వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 21 నవంబర్ 2024

క్షేత్రస్థాయిలో పర్యటించి నాణ్యతతో ప్రజల సమస్యలు పరిష్కరించాలి

రాయచోటి, నవంబరు 20, ప్రభాతవార్త:

మండల పరిధిలో పీజీఆర్ఎస్, సీఎంఓ నుంచి అందిన ప్రజా ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేసి ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మండల మండల అధికారులను ఆదేశించారు. బుధవారం రామాపురం మండలాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో పీజీఆర్ఎస్, మ్యుటేషన్లు, చుక్కల భూములు, ఇతర రెవెన్యూ సేవలు, అపార్ ఐడీ జనరేషన్, హౌసింగ్ జియో ట్యాగింగ్, బ్యాంక్ అకౌంట్లకు ఆధార్ లింకు తదితర అంశాలలో రెవెన్యూ అధికారులతో, ఎంపీడీవో కార్యాల సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. విద్యార్థుల అపార్ ఐడీ జనరల్‌కు సంబంధించిన పనిని వేగవంతం చేయాలని ఆదేశించారు. పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన 18 పనులలో 11 పనులు పూర్తి చేశారని మిగిలిన వాటిని త్వరగా పూర్తి చేయాలన్నారు. పిల్లల హాజరుపై నోట్ క్యాం ఫొటో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని సూచించారు. సీసీ రోడ్ల నాణ్యతపై రహదారులను పరిశీలించారు. రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. ఈ సమావేశంలో డ్వామా, హౌసింగ్, ఆర్డీఏ పీడీలు వెంకటరత్నం, శివయ్య, సత్యనారాయణ, తహసీల్దారు, ఎంపీడీవో, ఎంఈవో, హౌసింగ్ ఏఈ, డీటీలు, ఆర్ఐ, వీఆర్వోలు, సర్వేయర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఎంఈవోలు పీహెచ్‌సీ డాక్టర్లు, నర్సులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిపై విచక్షణారహితంగా దాడి

- భయాందోళనలో విద్యార్థులు

కమలాపురం, నవంబరు 20, ప్రభాతవార్త:

కమలాపురం నగర పంచాయతీలోని బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థినిపై వ్యాయామ ఉపాధ్యాయురాలు విచక్షణారహితంగా దాడికి పాల్పడినట్లు తెలిసింది. ఉపాధ్యాయురాలు విచక్షణారహితంగా దాడి చేయగా చేతికి ఉన్న గాజు కుచ్చుకోవడంతో చేతికి రక్తగాయం అయినట్లు సమాచారం. ఈ దాడి విషయంపై ప్రిన్సిపల్‌ను వివరణ కోరగా దాడి విషయం వాస్తవమే అని వెంటనే విద్యార్థిని వద్దైద్య చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. వ్యాయామ ఉపాధ్యాయురాలిపై ఎటువంటి చర్యలు తీసుకుంటారనే విషయంపై స్పష్టత లేకపోవడంతో తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ భాస్కర్ మాట్లాడుతూ వ్యాయామ ఉపాధ్యాయులను వెంటనే బదిలీ చేయాలని ఆమె పనిచేస్తున్న ప్రాంతానికి పంపాలని డిమాండ్ చేశారు. ఆమెపై చర్యలు తీసుకోకపోతే ఆందోళన కార్యక్రమం చేస్తామని ఆయన హెచ్చరించారు.

స్టేడియం అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- మంత్రివర్గ సమావేశంలో స్పోర్ట్స్ మినిస్టర్ మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

రాయచోటి, నవంబరు 20, ప్రభాతవార్త:

రాష్ట్రంలో పలు స్టేడియంలలో అభివృద్ధి చేసేందుకు ఆగిపోయిన వాటిని పున: నిర్మించేందుకు వాటిని అభివృద్ధి పథంలో నడిపించేందుకు టీడీపీ ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రివర్గ సమావేశంలో స్పోర్ట్స్ మినిస్టర్ మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 163 స్టేడియంలో ఉన్నాయని ఇందులో 71 స్టేడియం నిర్మాణంలో ఉండగా 92 స్టేడియంలు ఇంకా పని పూర్తి కాలేదని సభ దృష్టికి తీసుకెళ్లారు. అదే విధంగా గత 20 ఏళ్లుగా బ్రహ్మానందరెడ్డి స్టేడియం నిర్మాణం నిర్లక్ష్యానికి గురికాలేదని అక్కడ జాతీయ స్థాయి నిర్మాణాలతో జిమ్నాస్టిక్, మరియు 4 అంతస్తుల భవనాన్ని నిర్మించారన్నారు. ఎప్పటికప్పుడు జాతీయ స్థాయి ప్రమాణాలతో 68లక్షలతో షాపింగ్ కాంప్లెక్స్ రూ.35లక్షలతో క్రీడామైదానం నిర్మిస్తున్నట్లు తెలిపారు. మంత్రివర్గ సమావేశంలో మంత్రి మండిపల్లి స్పోర్ట్స్‌కు అత్యంత ప్రాధాన్యత విలువ ఇస్తూ క్రీడలకు సంబంధించి కోట్లాది రూపాయలతో నిర్మాణ పనులు చేపట్టడం ఆగిపోయిన వాటిని నిర్మాణం చేపట్టడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆధార్ కేంద్రాలను తరచూ తనిఖీ చేయాలి

లక్కిరెడ్డిపల్లె, నవంబరు 20 ప్రభాతవార్త

మండల పరిధిలో పిజిఆర్ఎస్ మరియు సీఎంఓ నుంచి అందిన ప్రజా ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేసి అత్యంత ప్రాధాన్యతతో నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మండల అధికారులను ఆదేశించారు. బుధవారం లక్కిరెడ్డిపల్లె మండలాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయంలో పీజీఆర్ఎస్, మ్యుటేషన్లు, చుక్కల భూములు, ఇతర రెవెన్యూ సేవలు, అపార్ ఐడి జనరేషన్, హౌసింగ్ జియో ట్యాగింగ్, బ్యాంక్ అకౌంట్లకు ఆధార్ లింక్ తదితర అంశాలలో రెవెన్యూ అధికారులతో మరియు ఎంపీడీఓ కార్యాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, పీజీఆర్ఎస్ దరఖాస్తులను గుణాత్మకంగా పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే అన్ని రెవిన్యూ సేవల అంశాల్లో కాలపరిమితిలోగా పౌర సేవలు అందించి మండలానికి మంచి పేరు తీసుకురావాలని రెవెన్యూ అధికారులకు కలెక్టర్ సూచించారు. పి జి ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారంలో లక్కిరెడ్డిపల్లె ప్రగతి బాగుందని అధికారులను అభినందించారు. ఫ్రీ హోల్డ్ భూముల రిజిస్ట్రేషన్స్, చుక్కల భూముల పరిశీలన తదితరాల్లో పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు. మ్యుటేషన్స్ ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. హౌస్ హోల్డ్ జియో ట్యాగింగ్, ఆధార్ లింకేజీపై సంబంధిత అధికారులతో సమీక్షించి, పనుల్లో వేగం పెంచాలని, పురోగతిని మెరుగుపరచాలని ఆదేశించారు. మండలంలో గృహ నిర్మాణ పురోగతికి సంబంధించి పలు సూచనలు చేశారు. గ్రామాల వారీగా మరియు దశల వారీగా ఎల్ఎల్, బిబిఎల్, బిఎల్, ఆర్ఎల్, ఆర్సి స్థాయిల్లో సమీక్షించి, లబ్ధిదారులను చైతన్యపరచడం ద్వారా పురోగతిని మెరుగుపరచాలని సూచించారు. ఎవరికైనా రుణాల అవసరమైతే వెంటనే మంజూరు చేయించాలని డిఆర్డిఏ ఏపీఎంను ఆదేశించారు. బిఎల్ దశలో ఉన్నవారు ఇండ్లు కట్టడానికి ముందుకు రాకపోతే.. వీఆర్వో, పంచాయతీ సెక్రెటరీ, హౌసింగ్ ఏఈ లు సమన్వయంగా క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేసి సదరు లబ్ధిదారుకు ఇదివరకే ఇండ్లు ఉంటే తాసిల్దార్ కు నివేదిక సమర్పించాలన్నారు. అలాంటి వాటిని రద్దు చేయాలని తాసిల్దార్ కు కలెక్టర్ సూచించారు. అలాగే రీచ్‌ల నుంచి ఇసుకను తరలించడానికి ఏ వ్యక్తి కూడా యంత్రాలు వినియోగించవద్దని, దీనిపై తగిన విధంగా

పర్యవేక్షణ చేయాలని తహశీల్దార్, ఎంపీడీఓ, హౌసింగ్ ఇంజినీర్లను ఆదేశించారు. ఒకవేళ ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే వెంటనే యంత్రాలు, జేసీబీలను సీజ్ చేసి జరిమానాలు విధించాలన్నారు. విద్యార్థుల అపార్ ఐడి జనరేషన్ మరియు బ్యాంక్ అకౌంట్ లకు ఆధార్ లింకేజీ లలో కూడా లక్కిరెడ్డిపల్లి ప్రగతి బాగుందని కలెక్టర్ అభినందించారు. ఇంకను కొన్ని పెండింగ్ ఉన్న వాటికి సంబంధించి పనిని వేగవంతం చేయాలని ఆదేశించారు. ఏ విద్యార్థి లేదా తల్లిదండ్రులు అపార్ ఐడి లేదా ఆధార్ దిద్దుబాట్లు పొందడంలో లేదా ఏ రకమైన సర్టిఫికేట్‌లను పొందడంలో ఇబ్బంది పడకూడదని సూచించారు. తహశీల్దార్, ఎంపిడిఓ, డిటిలు ప్రతిరోజూ ఆధార్ కేంద్రాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు.

రైతులు రాత్రి 9గంటలనుంచి వ్యాపారం నిర్వహించుకోవాలి

బద్వేలు అర్బన్ , నవంబర్ 20 (ప్రభాతవార్త) :

బద్వేలు పట్టణంలోని పోరుమామిళ్ల రోడ్డులోని నడిరోడ్డుపై కూరగాయల వ్యాపారాలు చేసుకుంటూ ట్రాఫిక్ అంతరాయానికి గురవుతన్న కూరగాయల వ్యాపారులతో బుధవారం కూరగాయల మార్కెట్ వ్యాపారులతో మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, అర్బన్ సీఐ రాజగోపాల్‌లు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, అర్బన్ సీఐ రాజగోపాల్‌లు మాట్లాడుతూ కూరగాయల మార్కెట్ వద్ద తోపుడుబండ్లవారు వ్యాపారాలు చేసుకుంటూ ట్రాఫిక్ అంతరాయానికి పాల్పడుతున్నారన్నారు వ్యాపారులు రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ వ్యాపారాలు చేసి ట్రాఫిక్‌కు అంతరాయం కలగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. నిరంతరాయంగా వాహనాల రద్దీ ఎక్కువైందని ఇందుకు వ్యాపారులు సహకరించి ట్రాఫిక్ అంతరాయంలేకుండా కృషిచేయాలన్నారు. అలాగే కూరగాయల మార్కెట్ వద్దకు రైతులు 9 గంటల తర్వాతే వచ్చి తమ వ్యాపారాలు చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటిస్తూ చెత్తా,చెదారాన్ని ఎక్కడపడితే అక్కడ వేయకుండా మున్సిపల్ వాహనంలోనే వేయాలని సూచించారు. వ్యాపారులు యదావిధిగా కొనసాగిస్తే అక్కడి నుంచి మున్సిపల్ సిబ్బంది ద్వారా తొలగిస్తామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎస్ఐలు మాడిశెట్టి సత్యనారాయణ, రవికుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అల్టిమేటం కడప ఉక్కు పరిశ్రమ కట్టాల్సిందే

కడప కలెక్టరేట్, నవంబరు 20 ప్రభాతవార్త

కార్యాలయంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి కడప కలెక్టర్ చెరుకూరి శ్రీధర్‌ను కలిసి కడప ఉక్కు పరిశ్రమపై వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో వైయస్ షర్మిల రెడ్డి మాట్లాడుతూ దివంగత రాజశేఖర్ రెడ్డి ప్రత్యక్షంగా 25 వేలు పరోక్షంగా ఒక లక్ష ఉద్యోగాలు కల్పన కోసం కడప నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు ఆనాడు కడప ఉక్కు పరిశ్రమకు 5 వేల ఎకరాలను కేటాయించి ఉక్కు పరిశ్రమకు నాంది పలకడం జరిగింది ఆంధ్ర రాష్ట్ర విభజన లో భాగంగా ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా తో పాటు కడప ఉక్కు పరిశ్రమను పూర్తి చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర విభజనలో భాగంగా చెప్పడం జరిగింది. 2014లో కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారం చేపట్టడం జరిగింది. ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కడప ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశం కల్పిస్తామని మాయ మాటలు చెప్పి ఐదేళ్ల పాలనలో తట్టెడు మట్టి కూడా వేయలేదన్నారు 2019లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి కడప ఉక్కు పరిశ్రమకు టెంకాయలు కొట్టి శంకుస్థాపన చేసి దివంగత రాజశేఖర్ రెడ్డి చిరకాల స్వప్నమని తెలిపి కాలయాపన చేస్తూ తిరిగి జిందాల్ కంపెనీతో కలిసి పని చేస్తామని మళ్లీ టెంకాయలు కొట్టి శంకుస్థాపన చేసి కడప ఉక్కు ప్రవహిశ్రమను గాలికి వదిలేసారన్నారు అభివృద్ధికి నోచుకోని రాయలసీమకు తలమానికమైన కడప ఉక్కు పరిశ్రమ నిర్మించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే కాకుండా రాయలసీమ అభివృద్ధిని మరిచారన్నారు కాదంబరి సినిమా హీరోయిన్ ను జిందాల్ తో చేతులు కలిపి కేసులు పెట్టి 40 రోజులు జైల్లో పెట్టారన్నారు పదేళ్ల బిజెపి పాలనలో ఇటు చంద్రబాబుతోను అటు జగన్ మోహన్ రెడ్డితో స్నేహబంధం ఉండి ఏరోజైనా కడప ఉక్కు పరిశ్రమ స్థాపనకు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవన్నారు నేను టెంకాయలు కొట్టినప్పుడల్లా మీకు శంకుస్థాపన చేసిన విషయం గుర్తుండాలని వినూత్నంగా నిరసన తెలిపారన్నారు ఉక్కు పరిశ్రమకు టెంకాయలు కొట్టి నాలుగు సార్లు శంకుస్థాపన కడప ఉక్కు పరిశ్రమకు మాజీ ముఖ్యమంత్రి దివంగత రాజశేఖర్ రెడ్డి 2008లో శంకుస్థాపన చేశారన్నారు తిరిగి చంద్రబాబు నాయుడు 2019 సార్వత్రిక ఎలక్షన్లకు ముందు స్థలాన్ని మార్చి తిరిగి ఉక్కు పరిశ్రమకు టెంకాయ కొట్టి శంకుస్థాపన చేశారన్నారు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 2019లో సార్వత్రిక ఎలక్షన్ల తర్వాత టెంకాయ కొట్టి మూడవసారి ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన చేశారన్నారు ఇదే జగన్ మోహన్ రెడ్డి జిందాల్ కంపెనీ తో కలిసి తిరిగి టెంకాయ కొట్టి నాలుగవ సారీ శంకుస్థాపన చేసి

కడప ప్రజలను మోసం చేశారన్నారు కడప ఉక్కు పరిశ్రమ ఒక కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమని తెలిపారు అవినాష్ ఎంపీగా 10 సంవత్సరాలలో కడప ఉక్కు పరిశ్రమకై ఏనాడైనా పోరాడాఎంపీ అవినాష్ రెడ్డి కడప ఉక్కు పరిశ్రమకు ఏనాడైనా దీక్షలు గాని నిరసనలు గాని తెలిపిన దాఖల ఏమైనా ఉన్నాయా అని ప్రశ్నించారు ఎంపీగా10 సంవత్సరాలలో ఏనాడైనా కడప ఉక్కు పై పార్లమెంటులో అవినాష్ ఏనాడైనా మాట్లాడగలిగారన్నారు. ఈ విషయాన్ని ప్రజలు ఆలోచించాలన్నారు ఎంపీ అవినాష్ రెడ్డి సోషల్ మీడియాలో మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేయించారని ఆరోపణలు చేశారు సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వారిని అరెస్టు చేస్తున్నారని వారి వెనుక ఉన్న బడా నేతలపై పోలీసులు విచారణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు

కడప ఉక్కు సాధనకై ఆమరణ నిరాహార దీక్షకైనా సిద్ధం

కాంగ్రెస్ పార్టీ తరపున నేను అల్టిమేటం జారీ చేస్తున్నానని కడప ఉక్కు పరిశ్రమ స్థాపించాలని రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే కడప ఉక్కు పరిశ్రమ స్థాపనకు నిధులను విడుదల చేసి కడపలో ఉన్న నిరుద్యోగ యువకులకు ఉద్యోగ కల్పన కల్పించాలని లేనిపక్షంలో ధర్నాలు నిరసనలు తెలపడమే కాకుండా ఆమరణ నిరాహార దీక్ష కైనా వెనుకాడబోదని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు.

గొంతు కోసుకున్న గురుకుల ఇంటర్ విద్యార్థిని

కమలాపురం, నవంబరు 20, ప్రభాతవార్త:

కమలాపురం నగర పంచాయతీలోని బీఆర్ అంబేద్కర్ గుకుల పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని కౌసల్య తన తరగతి గదిలో గొంతు కోసుకొని పడి ఉన్న విద్యార్థినిని గమనించిన ఉపాధ్యాయులు వెంటనే చికిత్స నిమిత్తం కమలాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రిన్సిపల్ తులసమ్మ తోటి విద్యార్థినిలతో కలిసి భోజనం చేసి ఎందుకు కౌసల్య డైనింగ్ హాలుకు వెళ్లింది. భోజనం చేయకుండానే వెనుతిరిగి తరగతి గదికి వెళ్లి చిన్న అద్దాన్ని పగలగొట్టుకొని ఆ దుమ్ముకతో కొద్దిగా గొంతు కోసుకొని స్పృహ కోల్పోయి పడిపోయింది. విద్యార్థినిది రాజంపేట అని ఆమె తల్లిదండ్రులు కువైట్‌లో ఉన్నారని విద్యార్థినికి చదువు మీద ఆసక్తి లేదని ఇటీవల ఆమె నానమ్మ పాఠశాలలో వదిలి వెళ్లింది అందుకోసమే ఇలా చేసుకొని ఉండవచ్చని అనుకుంటున్నామన్నారు. ఈ విషయమై ఎందుకిలా చేశావని మేము అడిగితే తాను పడుకున్నానని నాకు ఎలాంటి స్పృహ లేదని చెబుతోందని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. ఏం జరిగిందో ఎందుకు గొంతు కోసుకుందో పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది.

ప్రతిరోజు ఒక పుస్తకాన్ని చదవాలి

మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 20 ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు శాఖా గ్రంథాలయం నందు కేక గ్రంథాలయాధికారి తిరుపతమ్మ ఆధ్వర్యంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశం సందర్భంగా ముఖ్య అతిథులుగా ప్రొద్దుటూరు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున , కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత చదువుల బాబు, రచయిత జింక సుబ్రహ్మణ్యం, రిటైర్డ్ హెచ్ఎం గోపీనాథ్ రెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపల్ పద్మనాభ రెడ్డి, ఆర్టిపిపి ఇంజనీర్ ప్రభాకర్ రెడ్డి , రిటైర్డ్ టీచర్ చాడ మునిరెడ్డి, రిటైర్డ్ జెవివి కన్వీనర్ చంద్రశేఖర్, శ్రీరాములు హాజరై గ్రంథాలయోద్యమ పితామహుడైన అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మొదట చదువుల బాబు మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని,భవిష్యత్తులో ఏ విధంగా పఠణ సామర్థం చదవడం, స్వీయ రచన సామర్థం అలవాటు చేసుకోవాలన్నారు. జింక సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పుస్తకము నేస్తమని ఎంతో ఉన్నతంగా ఎదిగేందుకు పుస్తకాలు దోహదపడుతాయన్నారు. ప్రొద్దుటూరు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పూర్వం ఆదిమానవులకు లిపి లేదు కాబట్టి గురువులు చెప్పినది తాళపత్రాలు గ్రంథాలు చూసి మాత్రమే నేర్చుకునే వారని కానీ టెక్నాలజీ పెరగడం వల్ల విద్యార్థులకు ఒక గొప్ప అవకాశం వచ్చిందని అక్షరాల రూపంలో పుస్తకాలు వచ్చినాయని తెలుగు, తమిళం, కన్నడం,మలయాళం, సంస్కృతం మొదలగు భాషలు అనేకం వచ్చాయని, అప్పటి ఋషులు ఎంతో విజ్ఞానాన్ని మనకి వేదాలలో ఉపనిషత్తులలో పొందుపరిచారని బ్రహ్మ ముహూర్తంలో లేచి చదవాలని తెలిపినారు. ఆ సమయంలో మిగతా వారితో పోల్చుకుంటే బ్రహ్మ ముహూర్తములో లేచి చదివే వారికి అదనపు సమయం దొరుకుతుందని వివరించారు. రోజుకు ఒక పుస్తకాన్ని చదవాలని సూచించారు, విద్యార్థుల జీవితంలో 21 చదువుకునే వయస్సు లెర్నింగ్ ఏజ్ అని 21 తరువాత సంపాదించే వయసు ఎర్నింగ్ ఏజ్ అని చెప్పారు. కాబట్టి లర్నింగ్ ఏజ్ లో కష్టపడి చదువుకుంటే సంపాదించే వయ వయస్సు లో సంతోషంగా ఉండవచ్చని విద్యార్థులకు వివరించారు. వారం రోజులపాటు నిర్వహించిన వారోత్సవ పోటీ కార్యక్రమాలు వ్యాసరచన పోటీలు, డ్రాయింగ్ కాంపిటీషన్, జిరాఫీ కాంపిటీషన్, రిటన్ క్విజ్, స్పీచ్ కాంపిటీషన్ లలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు మున్సిపల్ కమిషనర్ ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులను ప్రధానము చేసినారు.గ్రంథాలయానికి ఎంతో అవసరమైనటువంటి 3500 విలువగల పుస్తకాల రాక్ ను రిటైర్డ్ ప్రిన్సిపల్ పద్మనాభ రెడ్డి గ్రంథాలయానికి డొనేట్ చేశారు. ఈ సందర్భంగ గ్రంథాలయ అధికారి పద్మనాభ రెడ్డిని శాలువతో సత్కరించి కృతజ్ఞత తెలిపినారు.ఈ కార్యక్రమములో గ్రంథాలయ పాఠకులు, పోటీలలో గెలుపొందిన విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప స్వామి అంబళం పడిపూజ

బద్వేలు అర్బన్, నవంబర్ 20 (ప్రభాతవార్త):

బద్వేలు పట్టణంలోని సిద్దవటం రోడ్డు శ్రీకృష్ణదేవరానగర్ రామాలయంలో బుధవారం సాయంత్రం పలువరు కాలనీవాసుల, ఆలయ పూజారి రమేష్ శర్మ, సత్యనారాయణ శర్మ మరియు ఆవులేటి చందు, గాజుల హరిక్రిష్ణ, గాజులపల్లె చంద్ర మోహన్‌రెడ్డి, ఆవుల కొండయ్య, ఆవుల ఆంజనేయులు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి అంబళం పడిపూజ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా పలువురు అయ్యప్పమాలదారుల భక్తుల మధ్య వైభవంగా నిర్వహించారు. అయ్యప్పస్వామి అంబళం పడిపూజను తిలకించేందుకు శ్రీకృష్ణదేవరాయనగర్ చుటుపక్కల ప్రజలు స్వామివారి ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణ మంతా స్వామియే శరణమయ్యప్ప నా మస్మరణతో మారో మ్రగింది. ఈ పూజకు రామనబోయిన మురళి యాదవ్,సతీమణి సునీత, రెడ్డి చికెన్ సెంటర్ గాజులపల్లె రమణారెడ్డి, సతీమణి లత, అఆఆగే ఆవుల నాగరాజు సతీమణి ప్రసన్న , చెరుకూరి రవికుమార్ సతీమణి సాయిప్రియాంక, ఆవులేటి చందు కుటుంబ సభ్యుల సహకారంతో అయ్యప్పస్వామి అంబళం పడపూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమాన్ని గురుస్వామి సూరారవికుమార్‌ల ఆధ్వర్యంలో కార్యక్రమ విశిష్టతను తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి చికెన్ సెంటర్ గాజులపల్లె రమణారెడ్డి, మున్సిపల్ సూపర్‌వైజర్ ఆవులేటి బాబి, ఆవులేటి శేఖర్‌రా యల్, గాజుల కుమార్, ఆవుల బుజ్జి, గాజుల నరసింహులు, బాబి, చెరుకూరి రవి, ఆవుల ప్రసాద్, ఆవుల నరసయ్యలతో పాటు ఆవుల సుబ్బరామయ్య (సాయిరాం గ్రూప్స్) సాయిరాం దొడ్లడైరీ పార్లర్ పాపిశెట్టి వీరాంజనేయులు (అంజి)తోపాటు శ్రీకృష్ణదేవరాయనగర్ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

రాయచోటి, నవంబరు 20, ప్రభాతవార్త:

రాయచోటి పట్టణంలోని ట్రాఫిక్ సీఐ విశ్వనాథరెడ్డి పట్టణంలోని సీఆర్ రెడ్డి డిగ్రీ కళాశాలలో విద్యారులతో రోడ్డు భద్రతపై ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో యువత అత్యధికంగా రోడ్డు ప్రమాదాల బారిన పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ తమ వాహనాలను నడిపేటప్పుడు తమ కుటుంబాన్ని గుర్తుంచుకోవాలని వాహనాలు అతివేగంగా నడపకుండా క్షేమంగా గమ్యానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

యానిమేటర్ల తొలగింపులను ఆపాలి

రాయచోటి, నవంబరు 20, ప్రభాతవార్త:

వీవోఏ (యానిమేటర్ల) తొలగింపులు ఆపాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు తెలిపారు. తొలగించిన వారిని విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మోకాళ్ల మీద కూర్చొని నిరసన తెలిపి ఏవోకు ఏపీ వెలుగు వీవోఏ ఉద్యోగుల సంఘం (సీఐటీయూ) ప్రతినిధులు వినతిపత్రం అందించారు. సీఎం ఆదేశాలను సైతం పట్టించుకోకుండా ప్రజలలో వ్యతిరేకతకు కారణమవుతున్నారని తక్షణం చోటా నాయకుల ఆగడాలు అరికట్టకుంటే ఉద్యమించాల్సి ఉంటుందని హెచ్చరించారు. 6 నెలల పెండింగ్ జీతాలు మీద దృష్టి పెట్టాలని వీఓఏలను తొలగించడం మీద కాదని ప్రభుత్వాన్ని కోరారు.

భూసేకరణ భూముల పరిశీలన

కాశినాయన , నవంబర్ 20 ప్రభాతవార్త

బెంగుళూరు అనంతపురం వయా శింగరాయకొండ మీదుగా అమరావతి కి నూతనంగా మంజూరైన "సిక్స్ వే",ఎన్ హెచ్167బి.జాతీయ రహదారుల నిర్మాణం భూసేకరణ లో జరిగిన అక్రమాలపై, జరుగుతున్న పనులను బుధవారం కడప జిల్లా జాయింట్ కలెక్టర్ అతిధి సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆమె నేరుగా భాదితులను విచారించారు. పోరుమా మిళ్ల మండలం బొప్పా పురం, చెన్నారెడ్డిపేట, పేరమ్మ గారిపల్లి, బ్రహ్మంగారి మఠం మండలంలో ని ముడుమాల,వెంకటాపురం ప్రాంతాల్లో రోడ్డు పనులు తనిఖీ చేశారు.జాతీయ రహదారి నిర్మాణం లో భూములు కోల్పోతే సిద్దు గురివిరెడ్డి కి ఏవిధంగా నష్టపరిహారం ఇస్తారని, కనీసం అధికారులు మాకు చెప్పలేదని రైతులు జాయిం ట్ కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. మరి కొందరు మాభూములకు నష్ట పరిహారం చెల్లించలేదని,దళారులు ఏది చెబితే అది రాస్తున్నారనిపిర్యాదు చేశారు.దీంతో అధికారులపై ఆగ్రహంవ్యక్తంచేశారు.ఇలాఎందుకు చేశారని,వారికి నష్టపోయిన వివరాలు నాకు పంపితే నష్టపరిహారం మంజూరు చేయిస్తామన్నారు పంటలు సాగుచేసుకోవాల్సిన వ్యవ సాయ భూములు ఇంటి స్థలాలకు ఎలా కేటాయించారని తహశీల్దార్ పై మండిపడ్డారు. చెన్నారెడ్డిపేట దగ్గర ఓ వ్యవసాయ భూమి ఇంటి ప్లాట్ లు వేసి జాతీయ రహదారి నిర్మాణం లో పోయాయని నష్ట పరిహారం చెల్లించలేదని యజమా ని జాయింట్ కలెక్టర్ కు విన్నవించ గా వ్యవసాయ పొలాల్లో ఇంటిప్లాట్లు వేశారని తహశీల్దార్ ను అడిగారు. దీంతో నాది ఒక్కటే గాదని పోరు మామిళ్ల పట్టణం అంతఇలానేచేస్తు న్నారని చెప్పడంతో ఆమెఅసహనం వ్యక్తం చేశారు.జా

ప్రమాదంలో గాయపడ్డ ఉద్యోగి మృతి

మదనపల్లెక్రైం, 20 ప్రభాతవార్త.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ ప్రైవేట్ ఫైనాన్స్ ఉద్యోగి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మదనపల్లెలో జరిగింది. తమిళనాడు దిండిగల్ జిల్లా పెరియకోటకు చెందిన ఆర్యుగం కుమారుడు మారిముత్తు(33) పట్టణంలోని దేవతానగర్ లో ఉంటూ ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలో పని చేస్తున్నాడు. ఆరునెలల క్రితం ఇతడికి స్నేహతో వివాహం జరిగింది. విధి ఈనెల 17న ఫైనాన్స్ కంపెనీ వసూళ్లకు వెళ్లి, ద్విచక్రవాహనంలో ఇంటికి తిరిగి వస్తుండగా, మదనపల్లె బైపాస్ రోడ్డులోని గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మరిమత్తును స్థానికులు గాయపడిన మారిముత్తును ప్రభుత్వజిల్లా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో బెంగళూరు మణిపాల్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతిచెందాడు. బుధవారం మృతదేహాన్ని శవపరీక్షల నిమిత్తం స్థానిక ప్రభుత్వజిల్లా ఆస్పత్రికి తరలించారు. ముతుడి భార్య సేహ పిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

అంతర్జాతీయ బాలల దినోత్సవం 2024 థీమ్

కడప లీగల్, నవంబరు 20, ప్రభాతవార్త:

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్. బాబాఫకృద్దీన్ అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ బాలుర గృహంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశం మొదటి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని నవంబరు 14న బాలల దినోత్సవం జరుపుకుంటామన్నారు. బాలలందరికి ఉచిత న్యాయ సహాయం అందజేయడం జరుగుతుందని అంతర్జాతీయ బాలల దినోత్సవం 2024 థీమ్ భవిష్యత్తును వినండి పిల్లల హక్కుల కోసం నిలబడండి అని నినాదం చేశారు. లీగల్ సర్వీసెస్ టోల్ ఫ్రీ నెంబర్ 15100పైన అవగాహన కల్పించారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర గృహం సూపరింటెండెంట్ వీరయ్య, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్‌పర్సన్ సాంబశివరావు, వైద్యాధికారి లక్ష్మీ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్స్ వరమ్మ, సుమిత్ర, సోషల్ యాక్టివిటీ మెంబర్ మన్సూర్ అలీఖాన్, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముందస్తు జాతీయ లోక్ అదాలత్ సమావేశం

కడప లీగల్, నవంబరు 20, ప్రభాతవార్త:

జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీదేవి, సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫకృద్దీన్‌లు జిల్లా ప్రధాన న్యామూర్తి చాంబర్‌లో పోలీసు అధికారులతో ముందస్తు లోక్ అదాలత్ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డిసెంబరు 14న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ సంఖ్యలో కేసులు రాజీ అయ్యే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కడప జిల్లా, అన్నమయ్య జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.

57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

పెండ్లిమర్రి, నవంబరు 20, ప్రభాతవార్త:

57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా బుధవారం ముగింపు రోజున బుధవారం స్థానిక హైస్కూలులో విద్యార్థులకు చిత్రలేఖనం, వేమన పద్యాలు సుమతి శతం పద్యాలు తదితర పోటీలు నిర్వహించి గెలిచిన విద్యార్థులకు స్థానిక ఉపాధ్యాయులు కళావతి బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠకులు, గ్రంథాలయ అధికారి మల్లేష్‌రెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

గ్రంథాలయాలతో విద్యార్థులకు విజ్ఞానం

తంబళ్లపల్లె, నవంబరు 20, ప్రభాతవార్త:

ప్రతి విద్యార్థి గ్రంథాలయంలోని పుస్తకాలను చదివి పఠనాసక్తితో పాటు విజ్ఞానం, వికాసం పెంపొందించుకోవాలని ఎంపీడీవో ఉపేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఎంపీపీ పాఠశాలలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈవో త్యాగరాజు మాట్లాడుతూ నేటి ఆధునిక యువత గ్రంథాలయాలలోని పుస్తకాలతో పాటు దినపత్రికలు, దేశ నాయకుల చరిత్రలు, క్రీడలు, సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. అనంతరం ఈనెల 14 నుంచి 20 వరకు గ్రంథాలయ వారోత్సవాలలో జరిగిన పలు రకాల పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంపీడీవో, ఎంఈవో గ్రంథాలయాధికారి జిలానీ బాషా, హెడ్మాస్టర్ రెడ్డప్పరెడ్డిలు బహుమతులు అందజేశారు. ఈ ముగింపు కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, సాయి విద్యామందిర్ హెడ్మాస్టర్ షాహిదా విద్యార్థులు పాల్గొన్నారు.

మూడు పూటలా హాజరు నుంచి మినహాయించండి

తంబళ్లపల్లె, నవంబరు 20, ప్రభాతవార్త:

ప్రభుత్వం చేపట్టిన రీ సర్వేలో భాగంగా గ్రామ స్థాయి భూముల సర్వే ముమ్మరంగా చేపట్టాల్సి ఉందని ఇందుకు తమ సచివాలయాలలో మూడు పూటలా హాజరు నుంచి మినహాయించాలని బుధవారం మండల సర్వేయర్ నరేంద్ర ఆధ్వర్యంలో విలేజ్ సర్వేయర్‌లు మండల పరిషత్ ఏవో థామస్ రాజాకు ఫిర్యాదు చేశారు. బుధవారం ఈ విషయమై సర్వేయర్లు తమ సమస్యను ఏవోకు వివరించగా ఆయన సర్వేయర్‌లకు నెలకు 3 ఓడీలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏవో థామస్ రాజా ప్రభుత్వ ఆదేశాలు మేరకు కట్టుబడి పని చేయాల్సి ఉందని చెప్పడంతో సర్వేయర్లు తిరుగు ముఖం పట్టారు. మండలంలో రీ సర్వే కాని పంచాయతీలకు కొందరు సర్వేయర్లను కేటాయించడంతో అక్కడి నుంచి తమ సచివాలయానికి వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనాల్సి ఉందని విలేకరుల ముందు వారు వాపోయారు.

ముగిసిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

చాపాడు, నవంబర్ 20, ప్రభాతవార్త:

57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలో ఘనంగా ముగిసినట్లు గ్రంథాలయ అధికారి శివశంకర్ రెడ్డి తెలిపారు. ఈ సంధర్భంగా మండల విధ్యాశాఖ అధికారి 2 వంశీకృష్ణ ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ దినపత్రికలు చదవడం ద్వారా విధ్యార్థులకు ఎన్ని అవకాశాలు ఉన్నాయో ఏ విధమైన కోర్సులు వాటిని గురించి తెలుసుకొనుట మరియు ప్రపంచ జ్ఞానాన్ని గ్రంధాలయాల ద్వారా చక్కటి అవకాశం కల్పిస్తున్నాయని కావున విధ్యార్థులు, యువత గ్రంధాలయాలను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఇందులో భాగంగా చిత్రలేఖన పోటీలు, వక్తృత్వ పోటీలు, వ్యాసరచన పోటీలలో పాల్గొన్న విధ్యార్థిని, విధ్యార్థులకు బహుమతులు ప్రధానం చేసినట్లు గ్రంధాలయ అధికారి తెలిపారు.

తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు

దువ్వూరు, నవంబర్ 20, ప్రభాతవార్త:

తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలని మండల వ్యవసాయ అధికారి అమర్‌నాథ్ రెడ్డి తెలిపారు. బుధవారం నాడు మండల పరిధిలోని పెద్ద భాకరాపురం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో అమర్‌నాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సంధర్భంగ ఆయన మాట్లాడుతూ పంటల సాగు విధానంలో పెట్టుబడి ఖర్చు విపరీతంగా పెరిగిందని ముఖ్యంగా ఎరవులు, పురుగు మందులు మరియు తెగులు మందులు రైతులు పోటీపడి పంటలకు వాడుతున్నారని ఈ విధానం సరైన విధానం కాదని అన్నారు. ఆయా పంటల సాగు విధానంలో ఏ ఎరువులు ఆ ఎరువులో ఏ పోషకాలు ఉన్నాయి పంట కాలంలో ఏ సమయంలో వాడాలి అనే అవగాహణ రైతుకు కలిగి ఉండాలని అన్నారు. రైతులందరు ఉత్తమ యాజమాన్య పద్ధతులపై అవగాహణ కలిగి ఉండాలని ఈ సంధఱ్భంగా మొక్కజొన్న పంటను పరిశీలించి కత్తెర పురుగు నివారణ చర్యలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం నుంచి సబ్జెక్ట్ మేటర్ స్పెషలిస్ట్ మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ వ్యవసాయ సహాయకుడు మనోజ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

బ్రహ్మంగారిమఠం, నవంబర్ 20, ప్రభాతవార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయ ప్రాంగణంలో ప్రొద్దుటూరుకు చెందిన ప్రాణదాత సేవా సమితి వారి ఆధ్వర్యంలో యాచకులకు వృద్ధులకు వికలాంగులకు దుప్పట్లను పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, పూర్వపు మఠాధిపతులు కుమారులు శ్రీ దత్తాత్రేయ స్వామి వారి చేతులు మీదుగా పంపిణీ కార్యక్రమం చేశారు ఈ సందర్భంగా ప్రాణదాత సేవా సమితి నిర్వాహకులు బచ్చల సునీల్ కుమార్, దివిజితేంద్ర నాథరాజు, వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మా సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది ఆలయ వద్ద ఉన్నటువంటి యాచకులకు,వృద్ధులకు, వికలాంగులకు దుప్పట్లను పంపిణీ చేయడం జరుగుతుందని ఈ ఏడాది కూడా అందులో భాగంగా చేస్తున్నామని,మా సంస్థ ద్వారా 2016 నుండి ప్రొద్దుటూరు పట్టణంలో అంబులెన్స్‌ను ఉచితంగా కల్పించడం,వైకుంఠ రథం,అనాథ శవాలకు అంత్యక్రియల కార్యక్రమాలు రక్తదానం అన్నదాన కార్యక్రమాలు వంటి సేవా కార్యక్రమాలు అందిస్తున్నామని భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో నారాయణరెడ్డి,మురళి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఝాన్సీలక్ష్మిబాయి జయంతి వేడుకలు

బద్వేలు రూరల్, నవంబర్ 20 (ప్రభాతవార్త) :

ఆంధ్రవిద్యార్థి సంఘం(ఏవీఎస్) ఆధ్వర్యంలో బద్వేలులోని గాయత్రి జూనియర్ కళాశాలలో బుధవారం ఝాన్సీలక్ష్మిబాయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ సంఘం నియోజకవర్గ కన్వీనర్ ప్రహల్ద్, ప్రిన్సిపల్ లక్ష్మినారాయణలు మాట్లాడుతూ 1857లో ఆంగ్లేయులపాలనకు వ్యతిరేకంగా జరిగిన మొదటి భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రముఖ పాత్ర పోషించారన్నారు. ఈమె1828వ సంవత్సరం నవంబర్19వ బ్రాహ్మణుల వంశంలో జన్మించారన్నారు. ప్రతి మహిళ ఆమెను ఆదర్శంగా తీసుకుని ధైర్యసాహసాలతో మెలగాలని సూచించారు. ఈకార్యక్రమంలో పలువురువిద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

మార్చి లోపు గృహ నిర్మాణాలు పూర్తి చేయండి

సిద్దవటం, నవంబరు 20, ప్రభాతవార్త:

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో హౌసింగ్ గృహ నిర్మాణ పనులు వేగవంతం చేసే దిశగా అవగాహన కల్పించారు. బుధవారం హౌసింగ్ పీడీ రాజారత్నం హౌసింగ్ నిర్మాణా వాసులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో 43 గృహాలు పూర్తయ్యాయని కొంత మంది గృహ నిర్మాణాలను అసంపూర్తిగా పనులు చేపట్టగా నిలిచిపోవడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. మార్చి లోపు నిర్మాణం పూర్తికాకపోతే ప్రభుత్వం నుంచి ఎటువంటి బిల్లులు మంజూరు కావని కావునా లబ్ధిదారులు గృహ నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ చెన్నయ్య, సర్పంచ్ బాలాజీ, ఇంజినీరింగ్ అసిస్టెంట్ సుబ్బరాయుడు, వర్క్‌ఇన్‌స్పెక్టర్ సునీత నిర్మాణవాసులు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదుతో జీవితం ఆనందమయం

సిద్దవటం, నవంబరు 20, ప్రభాతవార్త:

టీడీపీ సభ్యత్వ నమోదు తీసుకునే వారికి పలు లాభాలు చేకూరుతాయని వారి జీవితం బాగుపడుతుందని టీడీపీ నేత కాడే చెంచయ్య నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం భాకరాపేట తెదేపా కార్యాలయంలో మాట్లాడుతూ నియోజకవర్గ ఇన్ ఛార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో లక్ష సభ్యత్వ నమోదు కార్యక్రమం నియోజకవర్గ స్థాయిలో జరుగుతోందని టీడీపీ సభ్యత్వ నమోదు తీసుకునే వారికి పలు లాభాలు చేకూరుతాయని వాటి గురించి వివరించారు. అప్పటి సీఎం జగన్ చిన్నాన్న వైఎస్ వివేకా చనిపోతే దోషులను పట్టుకోవడంలో విఫలమైందని కూటమి ప్రభుత్వం వచ్చాక కదలిక రావడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు.

జగనన్న కాలనీ సమస్యలపై పోరాడదాం

సిద్దవటం, నవంబరు 20, ప్రభాతవార్త:

మండలంలోని జగనన్న కాలనీ వాసుల సమస్యలపై పోరాడదామని గత వైసీపీ ప్రభుత్వ కాలనీలో కొండలు, గుట్టల్లో లే అవుట్లు కేటాయించారని ధనవంతులకు ఒక న్యాయం నిరుపేదలకు ఒక న్యాయమా అంటూ అఖిల భారత అగ్రగామి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కోటపాటి సుబ్బమ్మ మండిపడ్డారు. బుధవారం ఉప్పరపల్లె గ్రామ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ మండల పరిధిలో గత వైసీపీ ప్రభుత్వం కకేటాయించిన జగనన్న కాలనీలో మౌలిక వసతులు లేవని వాటిపై పోరాడదామని పిలుపునిచ్చారు. మండల పరిధిలోని జగనన్న కాలనీలపై సమగ్ర విచారణ జరపాలని జిల్లా సర్వోన్నతాధికారికి నివేదిక సమర్పిస్తామన్నారు.

రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ

సిద్దవటం, నవంబరు 20, ప్రభాతవార్త:

మండలంలోని మాధవరం-2 రైతు సేవా కేంద్రాన్ని అగ్రికల్చర్ సహాయ వ్యవసాయ సంచాలకులు తనిఖీ చేసి పలు రికార్డులు పరిశీలించారు. రైతులకు అందుబాటులో ఉండి సలహాలు సూచనలు అందించాలని ఇబ్బందికి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ నిల్వ ఉన్న 34 బస్తాల యూరియా అవసరమైన రైతులు వినియోగించే విధంగా ఇవ్వాలని అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖాధికారి రమేష్‌రెడ్డి, ఉద్యాన అధికారి భరత్‌రెడ్డి, రైతు సేవా కేంద్రం వ్యవసాయ సంచాలకులు తదితరులు పాల్గొన్నారు.

దాడిలో గాయడపడి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

బద్వేలు , నవంబర్ 20 (ప్రభాతవార్త) :

నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం, చాబోలు గ్రామానికి చెందిన మంచాల వెంకటయ్య ను గొడుగునూరు క్రిష్ణయ్య, చెప్పలి దినేష్‌లు ఇరువురు రెండు మాసాల క్రితం దాడిచేసి గాయపరిచారు. వెంకటయ్య చికిత్స పొందుతూ ఈ నెల 15వ తేది మృతిచెందారు. ఈ విషయంపై అర్బన్ సీఐ రాజగోపాల్, ఎస్ఐ రవి కుమార్‌లు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ చాబోలు గ్రామానికి చెందిన వెంకటయ్య, అతని చెల్లెలును మొదటి ముద్దాయి అయిన గొడుగునూరు క్రిష్ణయ్య మధ్య కుటుంబ విషయంలో విడిపోయారు. ఈ క్రమంలో రెండవ ముద్దాయి అయిన చెప్పలి దిఏష్ తల్లితో వెంకటయ్య చనువుగా ఉండడాన్ని చూశాడు. గొడుగునూరు క్రిష్ణయ్య, దినేష్‌లు పథకం ప్రకారం బద్వేలులోని హెచ్‌పీ పెట్రోలు బంక్ వద్ద దాడిచేయగా అనంతరం ఆగస్టు 13 వతేది గ్రామంలో కత్తితో దాడిచేశాడు. వెంకటయ్యను చికిత్స నిమిత్తం నెల్లూరు, కడపకు తీసుకెళ్లినప్పటికీ చికిత్స పొందుతూ నవంబర్ 15 కడప రిమ్స్ ఆసుపత్రిలో మృతి చెందారు. వెంకటయ్య చనిపోవడానికి క్రిష్ణయ్య, దినేష్ కారణమని వారి తండ్రి చిన్నయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఇరువురిని అరెస్టుచేసి కోర్టులో హాజరు పరిచారు.

పోటీతత్వంతోనే గుర్తింపు లభిస్తుంది

సంబేపల్లె, నవంబరు 20, ప్రభాతవార్త:

విద్యార్థులు చిన్ననాటి నుంచి ఇతరులతో పోటీ పడి చదివినప్పుడే వారి ప్రతిభకు గుర్తింపు లభిస్తుందని సంబేపల్లె పీఎస్ సబ్ ఇన్‌స్పెక్టర్ భక్తవత్సలం అన్నారు. బుధవారం ఉదయం సంబేపల్లె మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ మాట్లాడుతూ యువకులు, విద్యావంతులు, విద్యార్థులు సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండి అందుబాటులో ఉన్న గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం సంబేపల్లె బ్రాంచ్ గ్రంథాలయం రికార్డు అసిస్టెంట్ రెడ్డిశేఖర్ మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం, క్విజ్ క్రీడా పోటీలు నిర్వహించామన్నారు. అనంతరం ఈ పోటీలలో ప్రతిభ చూపిన పావని ఆఫ్రా, జ్యోత్స్న, మానస, యశ్రిత, శరన్, ఉజ్వల్ నాయక్, ప్రణీత్, మస్తాన్, వెంకట జశ్వంత్‌లకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్‌రెడ్డి, పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు శంకరయ్య, జీవశాస్త్ర ఉపాధ్యాయులు రెడ్డిశేఖర్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

సాగుకు పనికిరాని భూమిలో వృక్షజాతి పెంపకం

వీరపునాయునిపల్లె, నవంబరు 20, ప్రభాతవార్త ః

సాగుకు అనుకూలం లేని భూమిలో అంతరించిపోతున్న వివిధ రకాల వృక్షజాతుల పెంపకం కోసం ఏర్పాటు చేసిన వీరపునాయునిపల్లె మండలస్థాయి ఉమ్మడి భూమి అభివృద్ధి సమితి సమావేశం బుధవారం ఉపాధిహామీ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి 20 గ్రామాలకు సంబంధించిన ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సమావేశంలో జిల్లా కోఆర్డినేటరు రామకృష్ణ మాట్లాడుతూ మండలంలోని సాగుకు పనికిరాని భూమి అనగా కొండలు, గుట్టలు, వాగులు, వంకలు ఎక్కడైతే ఉంటాయో అక్కడ అంతరించిపోతున్న వృక్షజాతులను పెంచితే పర్యావరణ పరిరక్షణ, వాతావరణ కాలుష్యాన్ని నివారించవచ్చన్నారు. ఉపాధిహామీ పథకం ఈసీ పవన్ మాట్లాడుతూ ప్రతి గ్రామం నుండి ఇలాంటి మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలన్నారు. టెక్నికల్ అసిస్టెంట్ వై.వెంకట సునీల్ మాట్లాడుతూ ఇలాంటి భూములలో బ్లాక్ ప్లాంటేషన్, పండ్ల తోటల కార్యక్రమాలు చేపట్టడం ల్ల అక్కడ ఉన్న ఉపాధి కూలీలు పనులు కల్పిస్తూ ఆర్థికంగా లబ్ధి పొందడానికి దోహదపడుతుందన్నారు. ప్లాంటేషన్ సూపర్‌వైజరు సుబ్బారెడ్డి మాట్లాడుతూ నీటి సంరక్షణ పనులైన కందకాలు, క్యాటిల్ పాండ్లు, పెరల్ ట్రెంచ్లు, కంటిన్యూ కాన్పూర్ ట్రెంచ్లు మొదలగునవి చేపట్టవచ్చన్నారు. జిల్లా అధ్యక్షుడు రమణ మాట్లాడుతూ ప్రతి గ్రామ ప్రజల సహకారంతోనే ఇలాంటి మంచి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టవచ్చన్నారు. కలుషితం లేని వాతావరణం ఉన్నప్పుడే ప్రజలు ఆయురారోగ్యాలతో ఉంటారన్నారు.

పీబీసీ కాలువకు నీరు విడుదల

వేంపల్లె, నవంబరు 20, ప్రభాతవార్త ః

పులివెందుల బ్రాంచి కెనాల్ ద్వారా మండలంలోని పాములూరు, కత్తులూరు, అయ్యవారిపల్లె, అమ్మగారిపల్లె గ్రామాలకు సాగు, తాగునీటిని బుధవారం విడుదల చేసినట్లు వేంపల్లె మండల టీడీపీ కన్వీనరు రామమునిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో నీటి లభ్యత తగ్గి బోర్లు ఇంకిపోయాయని, దీంతో పంటలు దెబ్బతిని నష్టపోయే పరిస్థితి ఉందని రైతులతో కలిసి కన్వీనరు రామమునిరెడ్డి పీబీసీ ఈఈ రాజశేఖర్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. ఇందుకు స్పందించిన ఆయన పీబీసీ నుండి కొత్తపల్లె చెరువుకు, అక్కడ నుండి కత్తులూరు, అమ్మగారిపల్లె కాలువకు నీరు విడుదల చేస్తామని రైతులకు హామీఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు బుధవారం పీబీసీ ద్వారా నీటిని విడుదల చేశారు. దీంతో ఆయా ప్రాంతాల రైతులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవి, కన్వీనరు రామమునిరెడ్డి, ఈఈలకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

నేత్రదానంతో చూపు ప్రదానం

పులివెందుల, నవంబరు 20, ప్రభాతవార్త ః

పులివెందుల మండలంలోని నల్లపురెడ్డిపల్లె గ్రామానికి చెందిన గుత్తి లక్ష్మిదేవి బుధవారం మృతిచెందారు. దీంతో ఆమె భర్త జోగయ్య, కుమారులు ఆర్టీసీ కంట్రోలరు ఆదినారాయణ ఆచారి, వెంగముని, కోడళ్లు రాధామణి, అరుణ్, మనువడు యతీశ్వర్, అన్వేష్, మనవరాలు మౌనికలు నేత్రదానానికి అంగీకరించారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ, స్నేహిత అమృతహస్తం సేవా సమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షుడు రాజులకు సమాచారం ఇచ్చారు. అధ్యక్షుడు రాజు, టెక్నీషియన్ హరీష్‌లు కలిసి మృతురాలి ఇంటికి వెళ్లి కార్నియాలను సేకరించారు. హైదరాబాదులోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపినట్లు తెలిపారు.

పుష్కల్ ఆగ్రోటెక్ రీటైల్ ఔట్‌లెట్ ప్రారంభం

పులివెందుల, నవంబరు 20, ప్రభాతవార్త ః

శివశక్తి గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌లో ఒకటైన పుష్కల్ ఆగ్రోటెక్ లిమిటెడ్ రీటైల్ ఔట్‌లెట్‌ను బుధవారం పులివెందులలో ప్రారంభించారు. శివశక్తి గ్రూఫ్ ఆఫ్ కంపెనీస్ ఛైర్మన్ నందిగం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ పరిసర గ్రామాలలో హార్టికల్చర్, అగ్రికల్చర్ బాగా అభివృద్ధి ఉందని, అలాగే మా సంస్థ కూడా నూతన టెక్నాలజీ, నాణ్యమైన నూతన వ్యవసాయ ఉత్పత్తులను రైతులకు అందిస్తామని తెలిపారు. రీటైల్ ఔట్‌లెట్ నందు నాణ్యమైన ఉత్పత్తులతో పాటు రైతులకు కావల్సిన అగ్రో కెమికల్స్, సేంద్రీయ, జీవన ఎరువులు అందించడమే కాకుండా రైతులకు కావల్సిన పంటల విషయాలను, పంటలను ఆశించే చీడపీడలను అరికట్టుటకు కావల్సిన విషయాలను తెలిపేందుకు అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. రైతుల పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు నివారణ చర్యలు తెలిపేందుకు ఫీల్డ్ ఆఫీసర్లు అందుబాటులో ఉంటారని మేనేజింగ్ డైరెక్టరు హరీష్‌బాబు, సీఈవో నరసింహరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ వైస్ ప్రెసిడెంట్ శర్మ, జనరల్ మేనేజరు కె.శివసాగర్‌బాబు, రీజనల్ మేనేజరు రాజశేఖర్, రవీంద్రశెట్టి, మేనేజరు సురేష్, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

మర్యాదపూర్వక కలయిక..

కలికిరి, నవంబరు 20, ప్రభాతవార్త:

రాష్ట్ర సమాచార ప్రధాన కమిషనర్ రెహనా బేగును సమాచార హక్కు సంఘం నేతలు ఉమ్మడి చిత్తూరు జిల్లా జనరల్ సెక్రటరీ దేరంగుల వినాయక మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య సమాచార సంబంధాలు ప్రతిష్టగా అమలు జరిగేలా చూడాలని వారు రాష్ట్ర సమాచార శాఖ ఆర్‌టీఐ కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు.

అక్రమ టోల్‌గేట్ వసూలు రద్దు చేయాలి

జమ్మలమడుగు, నవంబరు 20, ప్రభాతవార్త:

ప్రపంచ పర్యాటక కేంద్రం గండికోటలో గత కొద్ది నెలలుగా వసూలు చేస్తున్న అక్రమ టోల్ గేటు వసూలు రద్దు చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్ తెలిపారు. బుధవారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్డీవో సాయిశ్రీకి ఆమె కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. రోజు వందల సంఖ్యలో పర్యాటకులు వస్తున్నారని వచ్చిన వారికి టోలుగేటు ద్వారా డబ్బు వసూలు చేయడంతో టూరిస్టులు అసహనం వ్యక్తం చేస్తున్నారన్నారు. అధికారులు కోట అభివృద్ధికి వసూలు చేస్తున్నామని కానీ పురావస్తుశాఖకు సంబంధించిన కోటకు రాష్ట్ర టూరిజం వారు వసూలు మరీ విడ్డూరంగా ఉందన్నారు. ఇలా వసూలు చేయాలని జీవో ఇచ్చారా కనీసం రాతపూర్వకంగా అయిన రాసుకునారా, లేక నోటి మాట ద్వారా వసూలు చేస్తున్నారా అన్నది ప్రశ్నగా మారింది. టాయిలెట్లు లేవు, మంచినీటి సౌకర్యం లేదు, పర్యాటకులు కూర్చోవడానికి స్టాండ్‌లు లేవని పర్యాటకులు ఆరోపిస్తున్నారు. అధికారికంగా ఉద్యోగులను నియమించారా లేక అనధికారికంగా పెట్టారా అన్నది ప్రశ్నే అన్నారు. కావునా ప్రజల వద్ద నుంచి టోలుగేటు ద్వారా చేసే వసూలును రద్దు చేయాలని లేకుంటే భవిష్యత్తులో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో పర్యాటకులతో కలిసి ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేంద్ర, ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్

ప్రభుత్వ నియమకాల్లో వెయిటేజీ ఇవ్వాలి

లక్కిరెడ్డిపల్లి నవంబర్ 20 ప్రభాతవార్త

జిల్లాలో పనిచేస్తున్న 108 అంబులెన్స్ ఉద్యోగుల ఈ సమస్యలను పరిష్కరించాలని 108 సిబ్బంది సుందరంరెడ్డిబాబు పేర్కొన్నారు సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం, అధికారులకు వినతిపత్రాలు అంద జేశామన్నారు. శాంతియుత ఆందోళనలకు స్పందించకపోవడం బాధాకరమని తెలిపారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి కషి చేయకపోతే ఈనెల 25న సమ్మెలోకి వెళదామని హెచ్చరించారు. ప్రజలకు కలిగే అసౌకర్యానికి యాజమాన్యం, ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని పేర్కొన్నారు. 108 సర్వీసులను ప్రభుత్వమే నేరుగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇందులో పని చేస్తున్న వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని తెలిపారు. 8 గంటల పని దినం అమలు చేయాలన్నారు. ప్రభుత్వ నియమకాల్లో వీరికి వెయిటేజీ మార్కులు ఇవ్వాలని పేర్కొన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఇఎంటి నియామకాల్లో 108 పనిచేస్తున్న వారితో భర్తీ చేయాలని కోరారు. జీవో నంబరు 49ని అనుసరించి నెలకు రూ.4వేల చెల్లింపును పునరుద్ధరించాలని పేర్కొన్నారు. సహజ, ప్రమాదంలో మరణించిన ఉద్యోగి కుటుంబానికి రూ. 25 లక్షలు ఎక్స్గ్రేషియా అందించాలని పేర్కొన్నారు. శాశ్వత భవనాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రస్తుతం నిర్వహణ సంస్థ నుంచి రావాల్సిన బకాయిలను ప్రభుత్వమే బాధ్యత తీసుకుని చెల్లించేలా చూడాలని చెప్పారు. కార్యక్రమంలో 108 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సర్వే రాళ్లపై జగనన్న భూరక్ష పేరును తొలగింపు

ముద్దనూరు, నవంబర్ 20, ప్రభాతవార్త:

మండల పరిధిలోని యామవరం గ్రామంలో కూటమి ప్రభుత్వం రీ సర్వే లో భాగంగా సర్వే రాళ్లపై గత వైసిపి ప్రభుత్వం ముద్రించిన వైయస్సార్ జగనన్న భూరక్ష పేరును తొలగిస్తున్న కార్యక్రమాన్ని బుధవారం నాడు తాసిల్దార్ వరద కిషోర్ రెడ్డి మరియు జమ్మలమడుగు డిప్యూటీ సర్వేయర్ హరి, పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పన్నులు చెల్లించండి అభివృద్ధికి దోహదపడండి

యర్రగుంట్ల నవంబర్ 20 ప్రభాతవార్త

పట్టణ ప్రజలు 2024/25 రెండవ ఆర్థిక సంవత్సరమునకు సంబందించి ఇంటి పన్నులు ఆపరాధ రుసుము (వడ్డీ) లేకుండా చెల్లించుటకు చివరి తేది 31.12.2024, కావున నగర పంచాయతి ప్రజలందరూ ఈ సదుపాయమును సద్వినియోగపరచు కొనవలసిందిగా తెలియచేయడమైనది. పన్నుల వసూలు కొరకు నగర పంచాయతి సిబ్బంది మరియు సచివాలయ సిబ్బందితో టీములుగా వేయడము జరిగినది. వారు మీ యొక్క ఇంటి పన్ను మరియు నీటి పన్ను ఇతర పన్ను బకాయిలను మీకు తెలియచేయగలరు కావున పన్ను చెల్లింపుదారులు యర్రగుంట్ల నగర పంచాయతి ఆఫీసు నందు ఏర్పాటు చేసిన కౌంటర్ నందు లేక సచివాలయము నందు పన్నులు చెల్లిందగలరు, నగర పంచాయతి ప్రజలందరూ రాము చెల్లించవలసిన ఇంటి పన్నులు, ఖాలీ బాగా పన్నులు, నీటి పన్నులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులను సకాలములో చెల్లించి యర్రగుంట్ల నగర పంచాయతి సంస్థ అభివృద్ధికి సహకరించవలసిందిగా తెలియజేయడమైనది. చెల్లించనియెడల మీయొక్క నీటి, కొళాయి కనెక్షన్ తొలగించి చట్టపరమైన చర్యలు తీసుకోనబడునని తెలియచేయడమైనది.

పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి

యర్రగుంట్ల నవంబర్ 20 ప్రభాతవార్త

శాఖ గ్రంథాలయం ఎర్రగుంట్ల నందు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా వ్యాసరచన, చిత్రలేఖనం, కో కో వంటి వివిధ రకాల గేమ్స్ ఆడించడం జరిగింది. అందులో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ రికార్డ్ అసిస్టెంట్ వి. ఉమాదేవి గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు పాఠకులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ను పరిశీలించిన ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్

ముద్దనూరు,నవంబర్ 20, ప్రభాతవార్త:

పట్టణ పరిధిలోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను బుధవారం నాడు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జయరాజు పరిశీలించారు. ఎక్సైజ్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పలు రకాల రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఎక్సైజ్ స్టేషన్ అద్దె భవనంలో నిర్వహిస్తుండడంతో సొంత భవనం లేదా అని సిబ్బందిని ఆరా దిశారు. సిబ్బంది గత 2007వ సంవత్సరం లోనే ఎక్సైజ్ స్టేషన్ స్థలాన్ని కేటాయించారు అని సిబ్బంది తెలపడంతో కొత్త భవనం నిర్మించేందుకు ఉన్నతాధికారులకు నివేదించి త్వరలోనే శ్వాసతో భవనం ఏర్పాటు చేస్తామన్నారు. మండలంలో ఎక్కడైనా బెల్ట్ షాపులు నిర్వహించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. వైన్ షాప్ లలో మాత్రమే మద్యం విక్రయించాలని ఎక్కడైనా విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

కోడూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు ఇన్సులిన్ కొరత

రైల్వేకోడూరు అర్బన్, నవంబర్ 20, ప్రభాతవార్త.

సంబంధించిన సామాజిక ఆరోగ్య కేంద్రం నందు రెండు నెలలుగా మందులు ఇవ్వట్లేదని ఇన్సులిన్ కొరత చాలా ఎక్కువగా ఉందని,షుగర్ పేషెంట్లు ఎక్కువ కావడంతో పేద మరియు మధ్యతరగతి వారు ఔషధాలను కొనలేక చాలా ఇబ్బంది పడుతున్నట్లు వాపోతున్నారు.ప్రభుత్వాలు మాత్రం గొప్పలు చెప్పుకుంటూ ప్రజా ఆరోగ్యాలు గాలికి వదిలేసాయి అన్నట్టుగా రోగులు తెలుపుతున్నారు. కోడూరు ఆస్పత్రి నందుడాక్టర్లు కూడా కొరతగా ఉందని,30 పడకల ఆసుపత్రిని 50 పడకలుగా మార్చాలని, అధికంగా వస్తున్న రోగులను దృష్టిలో ఉంచుకుని దయచేసి ఇప్పటికైనా ప్రభుత్వ ఆసుపత్రుల నందు మందుల కొరత లేకుండా చూడాలని ముఖ్యంగా షుగర్ వ్యాధిగ్రస్తుల మైన మాకు ఇన్సులిన్ తొందరగా అందించాలని ఆయా ప్రాంతాల నుంచి ఆటోలలో వచ్చి పోవడానికి వందలు రూపాయలు ఖర్చు అవుతున్నాయని మందులు కొరత లేకుండా చూడాలని ప్రజలు తెలియజేస్తున్నారు.

విద్యార్థులకు బహుమతులు

మైదుకూరు, నవంబర్ 20, ప్రభాతవార్త:

మైదుకూరు శాఖ గ్రంథాలయం నందు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా 141124వ తేదీ నుండి 201124వ తేదీ వరకు వివిధ స్కూళ్లలో నియమించిన ఆటల పోటీలు, ఎస్సే రైటింగ్,డ్రాయింగ్, కాంపిటీషన్ నందు గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా మైదుకూరు హై స్కూల్ హెచ్.ఎం రామ్మోహన్ మరియు ఉపాధ్యాయులు చేతుల మీదుగా గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగిందని గ్రంథాలయ అధికారి కె.శ్రీనివాస్ రావు తెలియజేశారు.

నాలుగు గ్రామాలను దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తా

రాజంపేట, నవంబర్20, ప్రభాత వార్త :

మండలంలో నాలుగు గ్రామాలను దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానని గ్లోబల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పందేటి భూపతి రాజు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మండలం లోని తాళ్లపాక గ్రామంలో శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ అధినేత కొండూర్ భారత్ కుమార్ రాజు ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ట్రస్ట్ ద్వారా రాష్ట్రంలో ఇప్పటికే 30 గ్రామాలను దత్తత తీసుకొని, అక్కడ త్రాగునీటి సమస్యను నివారించడమే కాకుండా ఉచిత వైద్యం, స్మశానాల్లో క్రిమిటోరియంలు ఏర్పాటు చేయడం వంటివి చేశామన్నారు. అదేవిధంగా రాజంపేట మండలంలో ఇసుకపల్లి, హెచ్ చెర్లోపల్లి , తాళ్లపాక, ఎం జి పురం నాలుగు గ్రామాలను దత్తత తీసుకుని, ఇక్కడ మంచినీటి సౌకర్యార్థం ఫిల్టర్లు ఏర్పాటు చేయడం, ఆరోగ్యం బాగా లేని వారికి ఉచిత వైద్యం ట్రస్ట్ ద్వారా చేయించడం, స్మశానాలు లేని గ్రామాల్లో క్రిమిటోరియమ్ లు ఏర్పాటు చేయడం ముఖ్య ఉద్దేశమని ఆయన తెలియజేశారు. అంతేకాకుండా గతంలో కోవిడ్ మహమ్మారి వచ్చినప్పుడు ఆయన అమెరికా నుండే రెండు కోట్ల రూపాయల కోవిడ్ పరికరాలను గ్లోబల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అన్ని హాస్పిటలకు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఇప్పుడు కూడా రాజంపేట బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ శరత్ కుమార్ రాజు అభ్యర్థన మేరకు ఈ నాలుగు గ్రామాలు దత్తత తీసుకోవడం జరిగిందని, ఇకపై ఇక్కడ త్రాగునీటి సమస్య లేకుండా చూస్తామని, ఆరోగ్యపరంగా ఉచిత వైద్యం అందిస్తామని, స్మశానాలు లేకుంటే క్రిమిటోరియంలు ఏర్పాటు చేస్తామని, ఇవన్నీ పరిశీలించి గ్లోబల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సమకూరుస్తామని డాక్టర్ భూపతి రాజు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బాలరాజు, డాక్టర్ రవి రాజు, మరి కొంతమంది ప్రముఖులు ఆయనకు సలవా కప్పి ఘనంగా సన్మానించారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

రైల్వేకోడూరు అర్బన్, నవంబర్ 20, ప్రభాతవార్త.

పట్టణములోని పంచాయతీ కార్యాలయం దగ్గర ఉన్న గ్రంథాలయంలో బుధవారం గ్రంథాలయ అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో వ్యాసరచన ఆటల పోటీలు నిర్వహించారుపోటీలలో గెలుపొందున విద్యార్థిని విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి పోతురాజు రామయ్య విద్యార్థులకు ప్రశంసా పత్రం, మోమెంటు ఇచ్చి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ఇప్పటినుండి ఆటల పోటీలలో పోటీల్లో పాల్గొంటే క్రీడల కోటాలో ఉద్యోగ అవకాశాలు నిండుగా ఉంటాయని అలాగే జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు వార్తాపత్రికలు దేశభక్తుల నాయకుల చరిత్ర పుస్తకాలు ఇక్కడ ఉచితంగా లభిస్తాయని ప్రతి ఒక్క విద్యార్థి క్రమం తప్పకుండా ప్రతి రోజు ఏదో ఒక సమయంలో గ్రంథాలయలను సందర్శించి విజ్ఞానాన్ని పెంచుకొని ఉద్యోగ అవకాశాలు పొంది తమ కుటుంబానికి వెలుగు నింపు కోవాలని తెలిపారు స్వాతంత్ర సమరయోధుల భారతదేశ మహా నాయకుల చరిత్ర చదివి వారి అడుగుజాడల్లో నడిచి ప్రతి ఒక్కరూ సంఘానికి సేవ చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులుపార్వతి, సుబ్రహ్మణ్య శర్మ, ఉదయభాస్కర్, వెంకటేశ్వర్లు, సామాజిక కార్యకర్త మందపాటి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

జనసేనా లోనికి ముక్రంచాన్కు అవకాశం

రాజంపేట, నవంబర్20, ప్రభాత వార్త :

జనసేన అధినేత, కూటమి ప్రభుత్వం ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాజంపేట జానసేనా పార్టీ మాజీ పార్లమెంటు ఇన్చార్జి సయ్యద్ ముఖ్రం చాన్ కు మళ్ళీ అవకాశం ఇచ్చారు. ఈయన బుధవారం పవన్ కళ్యాణ్ పిలిపు మేరకు రాజధానికి వెళ్లి ఆయనను కలిశారు. గతంలో కనసేనా పార్టీ రాజంపేట మాజీ పార్లమెంట్ ఇంచార్జ్ సయ్యద్ ముక్రం చాన్.ను ఆయన మళ్ళీ పార్టీ లోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ మీకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

రూ.6కోట్లు విలువగల హెచ్ఎన్ఎస్ఎస్ భూమి స్వాధీనం

కురబలకోట, నవంబర్ 20 ప్రభాతవార్త :

హెచ్చరికలు బోర్డును ఏర్పాటు చేసిన దృశ్యం

కురబలకోట మండలం అంగళ్ళు గ్రామ సమీపాన హంద్రీ-నీవా కాలువకు సంబంధించిన ఆక్రమణకు గురైన భూమిని బుధవారం కురబలకోట మండల రెవెన్యూ అధికారులు హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులు స్వాధీనం చేసుకొన్నారు. అంగళ్ళు గ్రామ సర్వేనెంబర్ 220/2బిలో హంద్రీనీవా కాలువకు సంబంధించి ఒక ఎకరా 60సెంట్లు భూమిని రీయల్టర్లు వెంచర్లలో కలిపి ఇంటి ప్లాట్లు వేసి విక్రయించారు. దీనిపై ఫిర్యాదులు రావడంతో రెవెన్యూ అధికారులు హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులు సర్వే చేసి హద్దులు రాళ్ళు నాటి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూములు వంక పరంబోకు, రస్తాప్రాంతాలను ఎవరైనా ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకొంటామని తహశీల్దార్ తపశ్వని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో అంగళ్ళు విఆర్ఓ ఖాదర్బాషా, ఆర్ఐ సుబ్రమణ్యం, సర్వేయర్ భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

కురబలకోట, నవంబర్ 20 ప్రభాతవార్త :

రక్తదానం నిర్వహిస్తున్న దృశ్యం

ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదానం అందజేసి కాపాడాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. బుధవారం మిట్స్ కళాశాలలో ఎన్టిఆర్ట్రస్టు ఆధ్వర్యంలో కళాశాలలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ప్రతి పౌరుడు రక్తదానం చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ శిబిరంలో 150మంది విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో అడ్వయిజర్ డీన్ తులసీరామ్నాయుడు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రాజేష్, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

90శాతం రాయితీపై డ్రిప్ పరికరాలు

కురబలకోట, నవంబర్ 20 ప్రభాతవార్త :

సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

రైతులకు 90శాతం రాయితీపై ప్రభుత్వం డ్రిప్ పరికరాలను సరఫరా చేస్తోందిన జిల్లా సూక్ష్మ నీటిసాగు అధికారి లక్ష్మీప్రసన్న తెలిపారు. బుధవారం అంగళ్ళు లోని ఆర్బికే సెంటర్లలో రైతులకు అవగాహన కల్పించాలని సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. రైతులకు డ్రిప్ ఇరిగేషన్ ఓ వరం లాంటిదని డ్రిప్ పరికరాలు లేకుండా పంటసాగు చేసే పరిస్థితుల్లో నీటి ఆదా కోసం ప్రభుత్వం రైతులకు 90శాతం రాయితీపై ఈ పరికరాలను సరఫరా చేస్తోందని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో28950 హెక్టార్లలో రైతులు పరికరాల కోసం రిజిస్ట్రేషన్లు చేసుకొన్నట్లు ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో మదనపల్లె ఉద్యానవన అధికారి ఈశ్వర్ప్రసాద్రెడ్డి, మొలకలచెరువు ఉద్యానవన అధికారి భీమేష్, రైతు సేవా కేంద్రం సిబ్బంది, డ్రిప్ కంపెనీ ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

ఆటోను ఐచర్ వాహనం డికొన్న సంఘటనలో మహిళ మృతి

చిన్నమండెం నవంబర్ 20 ప్రభాతవార్త:,

మండలంలోని రాయచోటి మదనపల్లి ప్రధాన రహదారిలో చిన్నమండెం సమీపంలోని బెస్తపల్లి క్రాస్ వద్ద బుధవారం ఆటోను ఐచర్ వాహనం డి కొన్న సంగటనలో లక్ష్మీదేవి చనిపోగా 6మందికి తీవ్ర గాయాలయ్యాయి వారిలో ఇంకా ఒకరిద్దరి పరిస్థి ఆందోళన కరంగా వున్నట్లు పోలీసులు తెలిపారు. వివరాల లోకి వెళితే కలిబండకు చెందిన మహిళలు బెస్తపల్లి సమీపంలోని పొలం పనికి వచ్చి పని ముగించుకొని తిరిగి ఆటోలో వెళుతుండగా బెస్తపల్లి క్రాస్ వద్ద రోడ్డుపైకి వెళ్లగా అదేసమయంలో రాయచోటి వైపు నుండి మదనపల్లి వైపు వెళుతున్న ఇచర్ వాహనం ఆటోను డికొంది.

ట్రాఫిక్ నియమాలు తప్పక పాటించాలి

మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ దినేష్చంద్ర

మదనపల్లె, నవంబర్ 20 ప్రభాతవార్త :

మాట్లాడుతున్న ఎంవిఐ

వాహనదారులు ట్రాఫిక్ నియమాలను తప్పక పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ దినేష్చంద్ర తెలిపారు. పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రహదారి భద్రతపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంవిఐ మాట్లాడుతూ ప్రతి రోజూ రోడ్డు ప్రమాదాల వల్ల ఎందరో మరణించడమేకాకుండా అంగవైకల్యం చెందుతున్నారన్నారు. వాహనదారులు సెల్ఫోన్లో మాట్లాడుతూ డ్రైవ్ చేయడం, ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అనంతరం అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ రోడ్డుపై అతివేగంగా వెళ్ళడం కూడా ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రోడ్డుపై వెళ్ళేటప్పుడు నిదానంగా వెలుతూ గమ్యం చేరుకోవాలన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ రహదారికి ఇరువైపులా నియమించిన సైన్బోర్డ్సు నియమాలను తప్పక పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలన్నారు. రోడ్డు క్రాస్ చేసేటప్పుడు ఇరువైపులా చూసుకొని వెళ్లాలన్నారు. ద్విచక్ర వాహన దారులు హెల్మెట్స్ తప్పనిసరిగా వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీహరి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి అరుణ్కుమార్రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు ఆర్టీసిలో డయిల్ యువర్ డిఎం కార్యక్రమం

మదనపల్లె, నవంబర్ 20 ప్రభాతవార్త :

మదనపల్లె ఆర్టీసి వన్, టూ డిపోలకు సంబంధించి 22న ఉదయం 11గంటల నుంచి 12గంటల వరకు డయిల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వన్డిపో మేనేజర్ ఎం.వెంకటరమణారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఆర్టీసి ప్రయాణీకులు డిపో పరిధిలో గల సర్వీసుల వల్ల ఏదైనా సమస్యలు ఉన్నా ఆర్టీసి ఆదాయం పెంచేందుకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చేందుకు సెల్నెంబర్ 9959225676కు చేయాల్సిందిగా తెలిపారు. అదే విధంగా వన్, టూ డిపోలకు సంబంధించి అదేరోజు 12.30గంటలకు హైయ్యర్బస్సు యజమానులకు వన్డిపో కార్యాలయం నందు సమావేశం ఉంటుందన్నారు.

టౌన్బ్యాంకుకు టిడిపితోనే గుర్తింపు

మాజీ ఛైర్మెన్ నాదేళ్ల విద్యాసాగర్

మదనపల్లె, నవంబర్ 20 ప్రభాతవార్త :

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఛైర్మెన్

మదనపల్లె కో-ఆపరేటీవ్ టౌన్ బ్యాంకుకు రాష్ట్ర స్థాయి గుర్తింపు తెచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని టిడిపి సీనియర్ నాయకులు, టౌన్బ్యాంకు మాజీ ఛైర్మెన్ నాదేళ్ల విద్యాసాగర్ తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే షాజహాన్బాషా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టౌన్బ్యాంకు అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ ఎంతో కృషి చేసిందన్నారు. రెండు పర్యాయాలు ఛైర్మెన్గా తాను టౌన్బ్యాంకును అభివృద్ధి చేసి రాష్ట్ర స్థాయి గుర్తింపు తెచ్చేందుకు చర్యలు తీసుకొన్నానన్నారు. వారం రోజుల్లో జరగనన్ను టౌన్బ్యాంకు ఎన్నికల్లో ఎమ్మెల్యే షాజహాన్బాషా ఆశీస్సులతో తాను ఛైర్మెన్గా పోటీ చేయనున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ప్యానల్ను బలపరచి గెలిపించాలని కోరారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న ప్రచారాలు నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిటివి రవికాంత్, టౌన్బ్యాంకు సోము, కలకడ వేణుగోపాల్, నవీన్చౌదరి, పణికర్రెడ్డి, మహర్షి, పసుపుపొడి రవి, జోళిపాలెం చిన్ని, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పిసిసి అధ్యక్షురాలును కలిసిన రెడ్డిసాహెబ్

మదనపల్లె, నవంబర్ 20 ప్రభాతవార్త :

కాంగ్రెస్పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్.షర్మిలను బుధవారం మదనపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు రెడ్డిసాహెబ్ కలిశారు. మర్యాదపూర్వకంగా ఆయన పిసిసి అధ్యక్షురాలిని కలిసి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పిసిసి అధ్యక్షురాలు ఎంతో కృషిచేస్తోందన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్పార్టీని బలపరచాలన్నారు. రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. కేంద్రంలో రాహుల్గాంధీ ప్రధానిగా రాష్ట్రంలో షర్మిల ముఖ్యమంత్రిగా అధికార పగ్గాలు చేపట్టినప్పుడే రాష్ట్రం అభివృద్ధిలో పయనిస్తుందన్నారు.

జాతీయ రహదారిపై రైతులు రాస్తారోకో

కురబలకోట, నవంబర్ 20 ప్రభాతవార్త :

బాధిత రైతులతో చర్చిస్తున్న తహశీల్దార్

నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ అంగళ్ళు గ్రామ రైతులు బుధవారం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. జాతీయ రహదారి నిర్మాణం చేపట్టిన ఇంతవరకు అధికారులు తమకు నష్టపరిహారం చెల్లించకపోగా పదేపదే కార్యాలయాల చుట్టూ తిరిగినా పట్టించుకోలేదని అధికారుల తీరుకు నిరసనగా రోడ్డుపై రైతులు బైఠాయించారు. అంగళ్ళు గ్రామ సర్వేనెంబర్లో 132, 133 తదితర నెంబర్లలో రహదారికి తమ భూములు కేటాయించినా ఇంతవరకు నష్టపరిహారం చెల్లించకుండా రోడ్లు వేయడం తగదని వారు ఆరోపించారు. తమకు న్యాయం చేసేంతవరకు ఈ రోడ్డుపై ఎలాంటి వాహనాలను తిరగనీయమని బాధిత రైతులు హెచ్చరించారు. ఈ నెలాఖరులోగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా చూస్తానని తహశీల్దార్ తపశ్వని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.

ప్రజల సమస్యలను తీర్చుటకు కలిసికట్టుగా పని చేయాలి

వీరబల్లి, నవంబర్ 20, ప్రభాత వార్త :

మండలంలోని ప్రజలు సమస్యలు తీర్చుటకు ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసికట్టుగా పని చేయాలని రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గ్రామాలలో ప్రజల సమస్యలు తీరుస్తూ గ్రామాల అభివృద్ధికి పాటుపడాలన్నారు. పార్టీ వర్గ భేదాలు లేకుండా అందరూ కలిసికట్టుగా పని చేసినప్పుడే ప్రజల సమస్యలు తీరుతాయని దీంతో గ్రామాల అభివృద్ధి చెందుతాయి అన్నారు. ముఖ్యంగా మండలంలో ప్రస్తుతం రైతులు ఆశించిన వర్షం పడకపోవడంతో ఎటువంటి పంటలు పెట్టలేక నిరుత్సాహంతో రైతులు జీవనం సాగిస్తున్నారు అటువంటి రైతులకు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి, ఎంపీడీవో నూర్జహాన్, ఈవోపీఆర్డి రామచంద్రారెడ్డి, సర్పంచులు ఎంపీటీసీలు కోఆప్షన్ నెంబరు స్థానిక వైసీపీ యువ నాయకులు మదన్రెడ్డి , వీరనాగిరెడ్డి అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీతారాముల విగ్రహాల ప్రతిష్ట

వీరబల్లి, నవంబర్ 20, ప్రభాతవార్త :

మండలంలో పెద్దివీడు కొత్తపల్లిలో ఇటీవల నూతనంగా నిర్మించిన సీతారాముల ఆలయంలో బుధవారం విగ్రహాల ప్రతిష్టను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథ్రెడ్డి పాల్గొన్నారు. ముఖ్యంగా గత మూడు రోజులుగా ఆలయంలో వేద పండితుల ద్వారా ప్రత్యేక పూజలు అభిషేకాలు బ్రహ్మోత్సవం హోమం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఆఖరి రోజైన బుధవారం సీతారాముల లక్ష్మణ హనుమాన్ విగ్రహాలు ప్రతిష్ట నిర్వహించడం జరిగింది. అనంతరం సీతారాముల కళ

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

గాలివీడు, నవంబర్ 20(ప్రభాతవార్త):

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని వాటిని యువత, విద్యార్థులు వినియోగించుకుని విజ్ఞానవంతులు అవ్వాలని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గేశ్వర్‌రాజు, స్టేట్‌బ్యాంక్ మేనేజర్ వసంతలక్ష్మీలు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభకు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయాల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. గ్రంథ పఠనాన్ని నిత్యజీవితంలో భాగం చేసుకోవాలన్నారు. సెల్‌ఫోన్లకు బానిసలు కాకుండా గ్రంథాలయాలకు వచ్చి పుస్తక పఠనం ద్వారా విజ్ఞాన సముపార్జించి, ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం లైబ్రేరియన్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ వారోత్సవాలలో భాగంగా నవంబర్ 14 నుండి 20వ తేదీల వరకు జరిగిన వారోత్సవాలలో భాగంగా ప్రారంభం రోజున మొదలుకుని బాలల దినోత్సవం పుస్తక ప్రదర్శన విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహణ, సాంస్కృతిక కార్యక్రమాలు, కవి సమ్మేళనం, గ్రంథాలయ ఉద్యమకారుల సంస్కరణ సభలు వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం 50 మంది విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పీడీ భానుశ్రీ, పలు ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సీతారాముల విగ్రహ ప్రతిష్ట

సుండుపల్లె, నవంబర్20,ప్రభాతవార్త:

మండలంలోని ముడుంపాడు గ్రామపంచాయతీ కందులవారిపల్లెలో నిర్మించిన ఆలయంలో బుధవారం సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వాముల విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మూడు రోజుల నుండి ప్రత్యేక పూజలు నిర్వహించి బుధవారం గ్రామస్తులందరి సమక్షంలో స్వామివారి విగ్రహాలను ప్రతిష్టింప చేశారు. అనంతరం అభిషేకం పూజలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి రాజంపేట టిడిపి ఇన్చార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం ముఖ్యఅతిథిగా హాజరు కావడంతో ఆయనకు గ్రామస్తులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 11 గంటలకు అనంతరం సీతారాములను ప్రత్యేకంగా అలంకరించి కళ్యాణ వేదికపై ఆసీనులను చేశారు. మంగళ వాయిద్యాలు వేదమంత్రాల నడుమ స్వామివారి కళ్యాణాన్ని నిర్వహించారు. హాజరైన భక్తులకు నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజమ్మ, మాజీ సర్పంచ్ రాజగోపాల్,టిడిపి జనసేన నాయకులు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు భక్తులు హాజరయ్యారు.

సేవా కార్యక్రమాలతోనే సంతృప్తి

సర్పంచ్ చలపతి

మదనపల్లె, నవంబర్ 20 ప్రభాతవార్త :

సన్మానిస్తున్న దృశ్యం

సేవా కార్యక్రమాలు చేయడం వల్ల సంతృప్తి కలుగుతుందని కురవంక సర్పంచ్ చిప్పిలి చలపతి తెలిపారు. బుధవారం బహుజన యువసేన అధ్యక్షులు పునిత్ కుమార్ జన్మదినం సందర్భంగా పలుచోట్ల అన్నదానం, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత చిప్పిలిలో సర్పంచ్ కేక్‌కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ పునిత్ జన్మదినం సందర్భంగా పలువురికి అన్నదానం, సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం స్థానిక అంబేద్కర్ సర్కిల్ నుండి కేక్‌కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. జిల్లా ఏరియా ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చలపతితో పాటు పసుపులేటి శశికుమార్, కువైట్ మాధవరెడ్డి, బోయపాటి మురళి, మొలకలచెరువు రాజన్న, రైల్వే రమణ, బోర్‌వెల్ సుధాకర్, కనుగొండ, బహుజన యువసేన నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రధానం

విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

కురబలకోట, నవంబర్ 20 ప్రభాతవార్త :

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని కురబలకోట గ్రంథాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన, ఆటల పోటీల్లో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు బుధవారం గ్రంథాలయంలో డిఎల్‌పిఓ అమరనాథ్, ఎంపిడిఓ గంగయ్య, ఎంఈఓ ద్వారకనాథ్‌లు బహుమతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకోవాలని కోరారు. గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలని విద్యార్థులు గ్రంథాలయాలకు విచ్చేసి పఠనాశక్తిని పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి చంద్రశేఖర్‌నాయక్, గ్రామ సెక్రటరీ శేషగిరి కుమార్, టీచర్ నాగమణి, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగ్గురాయి టిప్పర్‌కు డోర్ లేకుండా రవాణా

- ప్రమాదాల భయంతో వాహనదారులు

ఓబులవారిపల్లె, నవంబరు 20, ప్రభాతవార్త:

స్టాక్‌పాయింట్ నుంచి ముగ్గురాయి లోడు తీసుకెళ్తున్న టిప్పర్లకు సంబంధించిన వెనక పక్క డోరు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ముగ్గురాయి రోడ్డుపై పడి ద్విచక్ర వాహనాలు చిన్న చిన్న కార్లు ప్రమాదాలకు గురవుతున్న సందర్భాలు ఉన్నాయని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా ఎక్కువగా మంగంపేట నుంచి రైల్వేకోడూరుకు వెళ్లడంతో కొన్నిచోట్ల రాళ్లు పడి బండ్లు ప్రమాదాలకు గురవుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై సీపీఎంఓను వివరణ కోరగా మా దృష్టికి వచ్చిన టిప్పర్లకు ఓనర్లకు ఫిర్యాదు చేసి చర్యలు తీసుకుంటామని ఎక్కడైనా టిప్పర్లకు డోర్లు లేకపోతే వేసుకోవాలని సూచిస్తామన్నారు.

498ఎ కేసులో చార్జిషీటు దాఖలైనా సరే ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయవచ్చు

(సుప్రీం కోర్టు తీర్పు) (హైకోర్టుకు ఆ అధికారం వుంది)

(ఎఫ్ఐఆర్‌ను, చార్జిషీటును త్రోసిపుచ్చుతూ సుప్రీం కోర్టు స్పష్టీకరణ)

బద్వేలు లీగల్, నవంబరు 20 ప్రభాతవార్త :

కోర్టులో చార్జిషీటు దాఖలైనా సరే ఆ కేసును కొనసాగించడం చట్టబద్ధ ప్రక్రియ దుర్వినియోగంగా హైకోర్టు భావించే విషయములో అలాంటి కేసులో ఎఫ్ఐఆర్‌ను హైకోర్టు కొట్టివేయవచ్చని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. సిఆర్‌పిసిలోని 482వ సెక్షన్ ప్రకారం అలాంటి కేసును కొట్టివేయడానికి హైకోర్టుకు అధికారం ఉంటుందని ఇద్దరు న్యాయమూర్తుల సుప్రీం కోర్టు ధర్మాసనం ఇటీవల తీర్పునిచ్చింది. ఈ మేరకు ఒక మహిళ తన అత్త మామలపై, భర్తపై ఐపిసి సెక్షన్ 498ఎ క్రింద దాఖలైన గృహ హింస కేసులో ఎఫ్ఐఆర్‌ను, చార్జిషీటును కొట్టివేస్తూ జస్టిస్ దీపంకర దత్తా, జస్టిస్ ఉజ్వల్ భూయాన్‌ల ధర్మాసనం తీర్పును వెలువరించింది. తమపై దాఖలైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలంటూ పిటీషనర్ భర్త అత్త మామలు చేసిన అభ్యర్థనను గుజరాత్ హైకోర్టు కొట్టివేయడంతో హైకోర్టు తీర్పుపై వారిరువురు సుప్రీం కోర్టుకు అప్పీలు చేసుకోగా తన భర్త అత్త మామలపై పిర్యాదుదారైన మహిళ 2002వ సంవత్సరంలో ఎఫ్ఐఆర్ దాఖలు చేశారు. ఆ తరువాత పరస్పర అంగీకారంతో భార్యా భర్తలు 2004 లో విడాకులు పొందారు. కాగా తమపై దాఖలైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ ఆమె భర్త, అత్త మామలు గుజరాత్ హైకోర్టును ఆశ్రయించారు. అయితే అప్పటికే చార్జిషీటు దాఖలై అప్పీలుదారులపై ప్రాథమిక నేరారోపణలతో కేసు నమోదైనందున ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయడం కుదరదని 2011 సెప్టెంబరు 14 తేదీన గుజరాత్ హైకోర్టు తీర్పు చెప్పింది. ఈ తీర్పును సవాలు చేస్తూ అప్పీలుదారులు సుప్రీం కోర్టును ఆశ్రయించగా 2023 మే 30 తేదీన పిర్యాదుదారుకు నోటీసు జారీ అయినా అప్పీళ్ళను వ్యతిరేకించడానికి ఆమె కోర్టుకు హాజరుకాలేదు. ఈ కేసులో 2004 సంవత్సరంలోనే భార్యా భర్తలు తమ వివాహ బంధాన్ని త్యజించి వారిద్దరు ఎవరికి వారు వేర్వేరుగా జీవనము కొనసాగిస్తున్నట్లు సుప్రీం కోర్టు గుర్తు చేసింది. ఈ అప్పీలును వ్యతిరేకించడానికి పిర్యాదుదారు ఏమాత్రం ఆసక్తిగా లేరని, అందుకే ఆమె కోర్టుకు హాజరుకాకపోయి ఉండవచ్చని పేర్కొనింది. ఎఫ్ఐఆర్ రద్దుకు సంబంధించి అభిషేక్ ఎదిరి స్టేట్ ఆఫ్ మధ్యప్రదేశ్ కేసులో సుప్రీం కోర్టు గతంలో వెలువరించిన తీర్పును ఉటంకించింది. ఎఫ్ఐఆర్ దాఖలైనప్పటికీ సిఆర్‌పిసి సెక్షన్-482 క్రింద కేసును కొట్టివేసేందుకు హైకోర్టుకు అధికారం ఉందని ఈ కేసులో సుప్రీం కోర్టు పేర్కొన్న విషయాన్ని ధర్మాసనం పునరుద్ఘాటించింది. ఈ మేరకు భారత రాజ్యాంగంలోని 142వ అధికరణం క్రింద తనకు గల ప్రత్యేక అధికారాలను సుప్రీం కోర్టు ఈ కేసులో వినియోగించుకుంది. దీర్ఘకాలిక వివాదాన్ని పరిష్కరించేందుకు ఎఫ్ఐఆర్‌ను, చార్జిషీటును, వాటి ద్వారా చోటుచేసుకున్న ఇతర కోర్టు ప్రొసీడింగ్స్‌ను కొట్టివేస్తూ ధర్మాసనం ఈ తీర్పును ప్రకటించింది. (శైలేష్ భాయ్, రామ్‌చోడిభాయ్ పటేల్ మరియు ఇతరులు ఎదిరి స్టేట్ ఆఫ్ గుజరాత్ మరియు ఇతరులు క్రిమినల్ అప్పీల్ నెం.1884/2013, 1885/2013)

డిబీటి రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభం

కడప, నవంబర్20, ప్రభాతవార్త:

ప్రభుత్వ పురుషుల కళాశాలలోని జంతు శాస్త్ర శాఖ వారి ఆధ్వర్యంలో డిబిటీ స్టార్ ప్రోగ్రాం లో భాగంగా రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ డాక్టర్ జి రవీంద్రనాథ్ ప్రారంభించారు. కార్యక్రమ ప్రారంభంలో ప్రధాన ఆచార్యులు డాక్టర్ జి రవీంద్రనాథ్ మాట్లాడుతూ అధునాతన పరికరాల యొక్క పని తీరును విద్యార్థి దశలోనే తెలుసుకోవడం ద్వారా విద్యార్థులలో పరిశోధనా నైపుణ్యాలను పెంపొందించవచ్చని తెలియజేశారు. కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసినటువంటి డాక్టర్ ఎన్ వెంకటరామిరెడ్డి, జంతు శాస్త్ర శాఖ సహాచార్యులు, యోగి వేమన విశ్వ విద్యాలయం, మాట్లాడుతూ మానవ పరిణామ క్రమంలో జన్యువుల యొక్క ప్రాముఖ్యత జన్యుల అనువంశికత విధానము, ఏపీ జెనెటిక్స్ ఏపీ జీనోమ్, జెన్యు శాస్త్రము మరియు ఏపీ జెనిటిక్స్ మధ్య తారతమ్యాలు డిఎన్ఏ రూపాంతరాలు జన్యు వలయము వివిధ అంశాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. అలాగే ప్రభుత్వ పురుషుల కళాశాలలో బయోటెక్నాలజీ విభాగాధిపతిగా పనిచేస్తున్నటువంటి డాక్టర్ పి కల్పన విద్యార్థులకు ప్లాస్మిడ్ ఐసోలేషన్ విధానాన్ని ప్రయోగపూర్వకంగా చేసి విద్యార్థులతో చేయించారు. కార్యక్రమ విద్భాగాధిపతి డాక్టర్ పి.రవిశేకర్ మాట్లాడుతూ వర్క్ షాప్ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ అధునాతన పరికరాల యొక్క విధి విధానాలు తెలుసుకోవడం ద్వారా విద్యార్థులు ఉన్నత విద్యలో మంచిగా రాణించవచ్చని తెలియజేశారు. డిబిటి స్టార్ స్టేటస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ వై సావిత్రి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో బయోటెక్నాలజీ విభాగంలో జరుగుతున్నటువంటి నూతన పరిశోధనలు సమాజానికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయని విద్యార్థులు వీటన్నిటిని తెలుసుకోవటం ద్వారా పరిశోధనల వైపు వారి దృష్టి కేంద్రీకంచవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రమేష్, అకడమిక్ కోఆర్డినేటర్ వెంకటసుబ్బయ్య, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ రామచంద్రయ్య,డా నాగేంద్ర, మహేష్, అపర్ణ,డాక్టర్ పి శశిదేవి, డా యూ శ్రీనిత, డాక్టర్ ఎన్ చంద్రమోహన్, మహిళా కళాశాల, రాజంపేట ప్రభుత్వ కళాశాల విద్యార్థులు, పులివెందల ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

జల్సాల కోసం అడ్డదారులు

రాగివైరు కోసం ట్రాన్స్‌ఫార్మర్‌లు ధ్వంసం

6మంది నిందితుల అరెస్ట్

రాజంపేట అర్బన్, నవంబర్ 20, ప్రభాతవార్త:

జల్సాల కోసం వారు అడ్డదారులు తొక్కారు. చేతిలో పని ఉన్న దాన్ని పక్కన పెట్టి సులభంగా డబ్బులు సంపాదించేందుకు చోరీలకు అలవాటుపడ్డారు. వ్యవసాకయ పొలాల్లో ట్రాన్స్‌ఫార్మర్‌లు ధ్వంసం చేసి రాగి వైర్లు దొంగలించి అమ్ముకునే వ్యసనానికి బానిస అయ్యారు. ఒకవైపు రైతులు మరొవైపు ట్రాన్స్‌కో అధికారులు పదే పదే ట్రాన్స్‌ఫార్మర్‌లు ధ్వసం, రాగివైర్ల చోరీపై ఆందోళనతో పోలీసులను ఆశ్రయించారు. రాజంపేట సబ్ డివిజన్‌లో పలు చోట్ల చోరీలకు పాల్పడిన ముఠాను మన్నూరు సీఐ మహమ్మద్ ఆలీ బుధవారం మీడియా ఎదుట హాజరు పరిచారు. విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు రాజంపేట రూరల్ ట్రాన్స్ కో ఏఈ ఈశ్వర్ రాజు ఫిర్యాదుతో రాజంపేట డీఎస్పీ ఎన్.సుధాకర్ రెడ్డి విచారణకు ఆదేశించారన్నారు. తరచు జరుగుతున్న చోరీలపై పోలీసులు నిఘా పెట్టారు. రాజంపేట పట్టణం మన్నూరు పాత వీధికి చెందిన పాకం శ్రీనివాసులు, గుండ్లూరు పంచాయతీ శంకరాపురానికి చెందిన బత్తల హరి ప్రసాద్, రాజంపేట పట్టణం జండామాను వీధిలో ఉంటున్న భూదేవల శ్రీనివాసులు, బలిజపల్లెకు చెందిన మనుబోలు గణేష్, గడ్డి వీధికి చెందిన కంబం పాటి వెంకట రమణ, బోయిన పల్లెకు చెందిన చెంచు వెంకటేష్‌లు, బ్రాహ్మణ పల్లె సమీపాన 33కేవి సబ్‌స్టేషన్ వద్ద పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. వీరంతా చోరీ చేసిన 190కేజీల రాగి వైరు 5సీసీ కెమెరాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రికవరి చేసిన కాపర్ వైరు విలువ 2.5లక్షలు అని, 5సీసీ కెమెరాల విలువ 25వేల రూపాయలు అని తెలిపారు. నిందితులు మన్నూరు పోలీస్ స్టేషన్ పరిధిలో 22ట్రాన్స్‌ఫార్మర్‌లు, రాజంపేట అర్బన్ పరిధిలో 2 ట్రాన్స్‌ఫార్మర్‌లు, రైల్వేకోడూరు 2, ఓబులవారిపల్లె, నందలూరు పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో 2 ట్రాన్స్‌ఫార్మర్‌లు మొత్తం 28ట్రాన్స్ పార్మర్లను ధ్వసం చేసి రాగి వైరును చోరీ చేశారని సీఐ తెలిపారు. పది నేరాలకు పాల్పడినల్లు తెలిపారు. నిందితులను కోర్టులో హాజరుపరుస్తున్నట్లు తెలిపారు. తెలిపారు. విలేకరుల సమావేశంలో రాజంపేట అర్బన్ ఎస్ఐ నాగేశ్వరరావు. మన్నూరు అర్బన్ ఏఎస్ఐ వర్మ, నంద తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాన్ని తనిఖీ చేసిన బీజేపీ పార్లమెంటు కన్వీనర్ బొమ్మన

బద్వేలు , నవంబర్ 20 (ప్రభాతవార్త) :

పట్టణంలోని బాలుర వసతిగృహం-2ను బీజేపీ పార్లమెంటు కన్వీనర్ బొమ్మన సుబ్బరాయుడు బుధవారం ఆకస్మిక తనిఖీచేశారు. విద్యార్థులకు ప్రభుత్వం అందించే మెనూ ప్రకారం బోజనం పెడుతున్నారని అడిగి తెలుసుకున్నారు. వారంలో ఎప్పుడు చికెన్ పెడతారని అడగగా మంగళ,ఆదివారాలలో పెడతారని విద్యార్థులు తెలిపారు. విద్యార్థులకు వసతిగృహంలో సౌకర్యాలన్ని ఉన్నాయా అని సుబ్బరాయుడు అడగడంతో వారు లేవని తెలిపారు. ముఖ్యంగా చలికాలం అయినందున దుప్పట్లు లేవని అడగడంతో బొమ్మన ఫౌండేషన్ ఆధ్వర్యంల పంపిణీ చేస్తామని విద్యార్తులకు తెలిపారు. అలాగే పుస్తకాల కొరత ఉందని వివరించారు. అనంతరం హాస్టల్ గదులలోనివసతులను పరిశీలించారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడి పరిసరాలన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్వచ్ఛభారత్ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ విషయాన్ని విద్యార్థులు గమనించాలన్నారు. మన చుట్టూ ఉన్న పరిసరాలు మనమేశుభ్రం చేసుకోవాలని వారికి వివరించారు. ప్రభుత్వాలు వసతిగృహాలలోని విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పించేందుకు కోట్ల రూపాయల నిధులు విడుదల చేస్తుందని విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వారికి సూచించారు.వసతిగృహాలు అంటే ఇంటి వాతావరణాన్ని తలపించే విధంగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సినబాధ్యత వసతిగృహ అధికారులపై ఉందని బొమ్మన సుబ్బరాయుడు తెలిపారు. ఏ విద్యార్థి మనోధైర్యాన్ని కోల్పోకుండాపట్టుదలతో విద్యాబోదనలు చేసి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తెచ్చినపుడే ఆ విద్యార్థి లక్ష్యం నెరవేరుతుందన్నారు. వసతిగృహంలోని పిల్లలకు పట్టుదల ముఖ్యమని ఎక్కడినుంచో వచ్చి విద్యను అభ్యసించి వారు తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని విద్యార్థులకు సూచనలు ఇచ్చారు.అనంతరం విద్యార్థులతో ముచ్చటించి వారి భోజనాన్ని పరిశీలించారు.

పార్కింగ్ కోసం భూములు కోల్పోతున్న బాధిత రైతులకు ప్రభుత్వ భూములిస్తాం

వాల్మీకిపురం, నవంబరు 20 ప్రభాతవార్తః

మదనపల్లె-తిరుపతి రహదారికి సంబంధించి వాహనాలు పార్కింగ్ కోసం భూములు కోల్పోతున్న బాధిత రైతులకు మరొక చోట ప్రభుత్వ భూములను అందించేవిధంగా చర్యలు తీసుకుంటామని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ అన్నారు. బుధవారం స్తానిక తమశీల్దారు కార్యాలయంలో ఎన్‌హెచ్ పార్కింగ్ కోసం భూములు కోల్పోతున్న రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈసందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ ఇప్పటికే ఎన్‌హెచ్ రోడ్లు నిర్మాణం కోసం భూములను కోల్పోయామని ఉన్న అరకొర భూములను కూడా పార్కింగ్ పేరుతో లాక్కుంటే తాము ఎలా జీవనం సాగించాలని ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూముల దగ్గరకు వెళ్లేందుకు ఎన్‌హెచ్ రోడ్డుకు అండర్‌పాస్ ఏర్పాటు చేయమని ఎన్‌హెచ్ అధికారులకు మొరపెట్టుకున్నా ప్రయోజనం లేదన్నారు. దీనిపై స్పందించిన జేసీ మాట్లాడుతూ రైతులు సహకరిస్తే పార్కింగ్ కోసం భూములు ఇస్తే వారికి మళ్లీ దగ్గరలో ఉన్న ప్రభుత్వ భూములను అందిస్తామని తెలిపారు. అలాగే అండర్‌పాస్ విషయం కూడా సంబంధిత అధికారుల దష్టికి తీసుకెళ్లామన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్దారు పామిలేటి , ఎన్‌హెచ్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

భూములు ఆన్‌లైన్ కాకపోతే తమ దృష్టికి తేవాలి

వీరపునాయునిపల్లె, నవంబరు 20, ప్రభాతవార్త ః

ఇటీవల కాలంలో ఎవరైనా భూములు కొనడం, అమ్మడం చేసి ఆన్‌లైన్ కాకపోతే వాటిని తమ దృష్టికి తెస్తే ఆన్‌లైన్ చేసి ఇస్తామని తహసీల్దారు లక్ష్మిదేవి అన్నారు. ఉరుటూరు, ఇందుకూరు, గంగిరెడ్డిపల్లె నేషనల్ హైవే రోడ్డుకు సంబంధించి భూములు కోల్పోతున్న రైతులతో బుధవారం ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూములు కోల్పోతున్న రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనిమెల, తంగేడుపల్లె, ఎస్.పాలగిరి పొలాల నేషనల్ హైవే రోడ్డుకు భూములు కోల్పోతున్న రైతులతో గ్రామసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాని ఆమె కోరారు. ఆర్ఐ సురేంద్ర, మండల సర్వేయరు, గ్రామ సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఇడుపులపాయలో పర్యటించిన వైఎస్ షర్మిళ

వేంపల్లె, నవంబరు 20, ప్రభాతవార్త ః

ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిళ బుధవారం ఇడుపులపాయలో పర్యటించారు. ఇక్కడి వ్యవసాయ క్షేత్రంలో ఉన్న దివంగత వైఎస్ఆర్ సమాధిని ఆమె దర్శించుకుని పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైఎస్ఆర్ విగ్రహం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వేలూరు శ్రీనివాసరెడ్డి, ధ్రువకుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

బద్వేలు అర్బన్, నవంబర్ 20 (ప్రభాతవార్త) :

కోదండరాముని ఆశీస్సులతో ప్రజలందరూ సుబిక్షంగా ఉండాలని ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డి, మున్సిపల్ చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్‌రెడ్డి, మాజీ కుడా చైర్మన్ గురుమోహన్ అన్నారు.బుధవారం వెంకటయ్యనగర్‌లో జరిగిన శ్రీ కోదండరామస్వామి విగ్రహప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి విచ్చేసినఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, ప్రముఖ పారిశ్రామిక వేత్త సానపురెడ్డి రాధాక్రిష్ణారెడ్డి, సమన్వయకర్త రమణారెడ్డి, మాజీ స్టేట్ డైరెక్టర్ సుందరరామిరెడ్డి, గాజులపల్లె కేశవరెడ్డి, పుత్తా శ్రీరాములు, ఆడిటర్ శివకుమార్‌తో పాటు పలువురు నాయకులకు ఆలయ నిర్వాహకులు తుమ్మిశెట్టి వెంకటసుబ్బయ్య, సునీల్‌కుమార్ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారివస్త్రం, పూలమాలతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందించారు. అనంతరం ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డితోపాటు పలువురు మాట్లా డుతూ వెంకటయ్యనగర్‌లో అత్యంత వైభవంగాకోదండ రామస్వామి ఆలయ నిర్మాణం చేపట్టి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనందదాయకమన్నారు. స్వామివారి కరుణ కటాక్షాలతో ప్రజలందరూ సుభి క్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోచాపాటి సాయి నారా యణరెడ్డి, బిజ్జం రమణ, ఆవుల శ్రీనివాసులు, పాపిశెట్టి వీరాంజనేయులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు మేధోసంపత్తికి నిలయాలు

రాజంపేట, నవంబర్, 20, ప్రభాతవార్త

గ్రంథాలయాలు మేధోసంపత్తికి నిలయాలని ప్రిన్సిపాల్ డా.పురుషోత్తమ్ పేర్కొన్నారు. బుధవారం రాజంపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు . కళాశాల గ్రంథాలయాన్ని ఉపయోగించుకుని విద్యార్థులు జ్ఞానాన్ని పొంది ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా లైబ్రరీ ఇంచార్జ్ డా.ఆదినారాయణ మాట్లాడుతూ విద్యార్థులు తమ విద్యాభివృద్ధికి అవసరమైన పుస్తకాలను తెలియ పరిస్తే వాటిని తెప్పించే ఏర్పాటు చేస్తామన్నారు. లైబ్రేరియన్ వి.శివలక్ష్మి మాట్లాడుతూ కళాశాల గ్రంథాలయాన్ని ఉపయోగించుకుని ముగ్గురు విద్యార్థులు అగ్నిపథ్‌లో ఉద్యోగాలు సాధించారని విద్యార్థులు గ్రంథాలయాన్ని ఉపయోగించుకుని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ వారోత్సవాలలో భాగంగా కళాశాల విద్యార్థులకు వ్యాస రచన, ప్రహేళిక, మేధో మదన క్రీడలు, చిత్ర పట ప్రదర్శన పోటీలు నిర్వహించారు. పై పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు చివరి రోజైన 20 వ తేదీ బహుమతి ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విజయవంతంగా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

ప్రొద్దుటూరు నవంబరు 20: ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పట్టణం రామేశ్వరం బాలబాలికల గ్రంథాలయం ఆధ్వర్యంలో జరిగిన 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు బుధవారం ఘనంగా ముగిసాయి. ఈ ముగింపు కార్యక్రమంలో రామేశ్వరం మునిసపల్ హైస్కూలు హెడ్మాస్టర్ సత్యబాబు, వసంతపేట మునిసిపల్ హైస్కూలు హెడ్మాష్టరు సుజాతమ్మ, ఈశ్వరరెడ్డినగర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల హెడ్మాస్టర్ డి. యన్. బేగం, రవీంద్ర స్కూలు హెడ్మాస్టర్ ఎస్ ఖాదర్ వలి రిటైర్డ్ హెడ్మాస్టర్ రాజశేఖరరాజు లు గ్రంథాలయ ముగింపు కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు గ్రంథాలయాల ఆవశ్యకతను గురించి తెలియచేశారు. వ్యాసరచన, చిత